# కర్నూలు నగర పాలక సంస్థ కమీషనరుగా రవీంద్రబాబు

➲ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**కర్నూలు, సూర్య ప్రతినిధి :** కర్నూలు నగర పాలక సంస్థ కమీషనరుగా సొంగా రవీంద్రబాబును నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో ఈ స్థానానికి ఐఎఎస్ అధికారి గొబ్బిళ్ల విద్యాధరి అనే అధికారిని నియమించి ఆ తరువాత ఆ నియామకాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకుంది. తాజాగా ఆ స్థానాన్ని భర్తీ చేస్తూ జీవో నంబరు 672 ను జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా మునిసిపల్ కమీషనర్లను భారీ ఎత్తున బదిలీ చేసిన ప్రభుత్వం ఆయా స్థానాల్లో స్థానిక ప్రజాప్రతినిధుల సిఫారసు మేరకు నూతనంగా అధికారులను నియమిస్తూ నిర్ణయం తీసుకుంది. దాంతో తొలి విడతగా బదిలీల జీవో విడుదల చేసింది.

మిగతా 2లో



కమీషనరుగా సొంగా రవీంద్రబాబు

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
శుక్రవారం | 30 ఆగస్టు 2024
పేజీలు 8

## శ్రీశైలం డ్యామ్ వద్ద

# కృష్ణమ్మ సోయగాలు



శ్రీశైలం డ్యాం పది గేట్ల ద్వారా నాగార్జున సాగర్‌కు నీటిని విడుదల చేస్తున్న దృశ్యం

- 10 గేట్ల ద్వారా నాగార్జున సాగర్కు నీటి విడుదల
- ఇన్ ఫ్లో 2,86,434 క్యూసెక్కులు
- అవుట్ ఫ్లో 3,48,235 క్యూసెక్కులు

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైలజలాశయం వద్ద కృష్ణమ్మ పరవళ్ళు తొక్కుతూ నాగార్జునుడి చెంతకు పరుగులెడుతోంది. ఎగువ పరివాహక ప్రాంతాల నుండి శ్రీశైలంకి వరద ప్రవాహం కొనసాగుతుంది. జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల ద్వారా 2,86,434 క్యూసెక్కుల వరద నీరువచ్చి శ్రీశైల

మిగతా 2లో

- పేరుకే ఉచిత ఇసుక విధానం
- చిన్న,చిన్న నిర్మాణాలకు ఇసుక కరువు
- ప్రకటించింది ఒకటి.. జరుగుతున్నది ఇంకొకటి
- వినియోగదారులకు తడిసి మోపెడవుతున్న రవాణా ఛార్జీలు

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** గత ప్రభుత్వం మాదిరి కాకుండా అందరికీ అందుబాటులో ఇసుకను అందిస్తామని కూటమి ప్రభుత్వం ప్రకటించింది. అందుకు అనుగుణంగా ఉచిత ఇసుక విధానాన్నిప్రవేశపెట్టింది. టన్ను ఇసుకను జీఎస్టీ, రాయల్టీ, డంపింగ్, తవ్వకం, లోడింగ్‌లను కలిపి రూ.326లను చెల్లిస్తే ఉచితంగా ఇసుకను అందిస్తామని ప్రకటన చేసింది. అయితే ప్రభుత్వం ప్రకటించింది ఒకటి అయితే... వాస్తవంగా జరుగుతోంది మరొకటి. ప్రభుత్వం ప్రకటించిన ధరలకు సామాన్యుడి ఇసుక అందని ద్రాక్షగా మారింది. పేరుకే ఉచిత ఇసుక అని ప్రజలు పెదవి విరుస్తున్నారు. చిన్న చిన్న నిర్మాణాలకు ఇసుక కరువైంది. రవాణా ఛార్జీలు వినియోగదారులకు కన్నీళ్లు తెప్పిస్తున్నాయి.

**అందని ద్రాక్షగా ఇసుక:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇసుక అందని ద్రాక్షగా మారింది. ఇసుక కావాలంటే వినియోగదారులు మొదట ఇసుక రీచ్ వద్ద

మిగతా 2లో

## సామాన్యుడికి

# అందని ఇసుక



## వైభవంగా శ్రీశైల మల్లన్న

# స్వర్ణ రథోత్సవం



**శ్రీశైలం,మేజర్ న్యూస్:** ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకొని శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లకు గురువారం స్వర్ణ రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు ఈ స్వర్ణరథాన్ని దేవస్థానానికి

మిగతా 2లో

# అపరచాణక్యుడు నాయుడు

- నాయుడు పలుకులు..మారిన స్వరాలు..
- పార్టీ క్యాడర్‌ను కాపాడుకున్నారు..
- ప్రతిపక్షాన్ని కోలుకోలేని దెబ్బతీశారు..
- అన్యులకు అవకాశం లేకుండా చేశారు..
- మీనాక్షి..మేలు..మేలు
- అధినేత ప్రశంసలు

నాయకుడంటే..ప్రతిపక్షం పతనం పైనే దృష్టిపెట్టడం కాదు.. తనను, తన పార్టీని, పార్టీని నమ్ముకున్న క్యాడర్‌ను కంటికి రెప్పలా కాపాడుకునేవాడు.. ఏ ఆపద వచ్చిన నేను మీకున్నాను.. అధైర్యపడకండని వెన్నుతట్టి ధైర్యంగా నిలబడేవాడు.

2లో



# వైభవంగా శ్రీశైల మల్లన్న స్వర్ణ రథోత్సవం

(మొదటి పేజి తరువాయి)

విరాళంగా సమర్పించారు.శ్రీశైల జగద్గురు పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ చెన్నసిద్ధరామ పండితారాధ్య శివాచార్య మహాస్వామి వారు ఈ స్వర్ణరథోత్సవానికి విచ్చేశారు.ఆరుద్రా నక్షత్రాన్ని పురస్కరించుకునివేకువజామునశ్రీస్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం,విశేష పూజలు జరిపించారు.ఉదయం 7.30గంటలకు ఈ స్వర్ణరథోత్సవం ప్రారంభమైంది.ఆలయ మహాద్వారం ముందుభాగం నుంచి ఆలయ నాలుగు మాడవీధుల గుండా ఈ రథోత్సవాన్ని జరిపించడం జరిగింది.సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా రథోత్సవంలో కోలాటం,చెక్కభజన మొదలైన జానపద కళారూపాలు కూడా ఏర్పాటు చేయబడ్డాయి.స్వర్ణ రథోత్సవంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి డి.పెద్దిరాజు దంపతులు,అర్చక స్వాములు, వేదపండితులు,పలు విభాగాల అధికారులు,పర్యవేక్షకులు తదితర సిబ్బంది,శివసేవకులు పాల్గొన్నారు.

**ఎన్నో జన్మల పుణ్యఫలితం - ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి:** ,ఎన్నో జన్మల పుణ్య ఫలితంగానే తమకు స్వర్ణరథాన్ని సమర్పించే అవకాశం లభించిందని స్వర్ణ రథోత్సవం దాత,కొవ్వూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు.ప్రతీమాసములో కూడా ఆరుద్రా నక్షత్రము రోజున దేవస్థానం వారు ఈ రథోత్సవాన్ని నిర్వహించడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందన్నారు. క్షేత్రాధిదేవులైన శ్రీభ్రమరాంబా మల్లికార్జున స్వామివార్లు అందరికీ శ్రేయస్సును కలిగించాలని వారు ఆకాంక్షించారు.

# కర్నూలు నగర పాలక సంస్థ కమీషనరుగా రవీంద్రబాబు

(మొదటి పేజి తరువాయి)

రానున్న రెండు, మూడు రోజుల్లో భారీ సంఖ్యలో మునిసిపల్ కమీషనర్ల బదిలీలు ఉంటాయని అధికారులు పేర్కొంటున్నారు. కర్నూలు నగర పాలక సంస్థ కమీషనరుగా రవీంద్రబాబు మూడవ సారి నియమితులు కావడం గమనార్హం.

**గూడూరు నగర పంచాయతీ గత కమీషనరుపై విచారణకు ఆదేశం :** గూడూరు నగర పంచాయితీ కమీషనరుగా ఎన్నికలకు ముందు పని చేసిన ప్రసాద్ గౌడుపై విచారణకు ఆదేశిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన ఎన్నికలకు ముందు ప్రభుత్వ సంక్షేమ పథకాల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మాదిరిగా ప్రసంగించారని ఎన్నికల కమిషన్‌కు తెలుగుదేశం నాయకులు అప్పట్లో ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఎన్నికల అధికారులు ఆయనను ఎన్నికల విధుల నుంచి తప్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తాజాగా ఆ ఫిర్యాదుపై విచారణ నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించి అనంతపురం మునిపల్ రీజనల్ డైరక్టరు ఎంవివిఎస్ మూర్తిని విచారణ అధికారిగా నియమిస్తూ జీవో విడుదల చేసింది.

# పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మఠం నిర్మాణానికి భూమి పూజ

**హొళగుంద,మేజర్‌న్యూస్‌:** హొళగుంద మండలం పెద్దహ్యాట గ్రామం సుళవాయి రోడ్డు మార్గంలో దోని భీమప్ప మనవడు మారెప్ప పోలంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మఠం నిర్మాణానికి గురవారం భూమి పూజను చేశారు.ఆదేవిధంగా రోడ్డు మార్గంలో బోర్డును ఏర్పాటు చేశారు.స్వామి వారి మఠం నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు పెద్దహ్యాట మారెప్ప చెప్పారు.

# సామాన్యుడికి అందని ఇసుక

(మొదటి పేజి తరువాయి)

బుకింగ్ చేసుకోవాలి. టన్ను ఇసుకను రూ.326ల మాదిరి ప్రభుత్వం అందిస్తుంది. అయితే పాయింట్ల వద్ద నుంచి వినియోగదారుడికి అందడం లేదు. కె.సింగవరం ఇసుక రీచ్ పాయింట్ నుంచి కర్నూలుకు 50కిలోమీటర్ల దూరం ఉంది. టన్ను ఇసుక కావాలంటే వినియోగదారుడికి రవాణా ఛార్జీలు కలుపుకొని రూ.750లు అవుతుంది. ఇసుక రవాణాకు కేవలం టిప్పర్లను కేటాయించారు. ఒక టిప్పర్‌లో 20టన్నుల ఇసుక పడుతుంది. 20టన్నుల ఇసుక ఒక అపార్ట్‌మెంట్ నిర్మాణాలకు సరిపోతుంది. కానీ ఒకటి, రెండు ఇళ్ల నిర్మాణాలకు ఈ పెద్ద మొత్తంలో ఇసుక అవసరం పడదు. దీంతో సామాన్యులకు ఇసుక అందని ద్రాక్షగా మారింది.

**భారమవుతున్న రవాణా ఛార్జీలు:**

వినియోగదా రులకు ఇసుక రవాణా ఛార్జీలు భారంగా మారాయి. టన్ను ఇసుకను రూ.326లు ప్రభుత్వం ధర నిర్ణయించింది. 20టన్నుల ఇసుకను 10టైర్ల టిప్పర్‌తో ఇసుక రవాణా ఛార్జీ రూ.3,600గా చెల్లించాలి. ఈ లెక్కన 20టన్నుల ఇసుక రూ.6,520లు పడుతుంది. రవాణా ఛార్జీలు రూ.3600లు టిప్పర్‌కు కట్టాలి. ఇది 20కిలోమీటర్ల




ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు




ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు

పరిధిలోని ఛార్జీ. అదే కర్నూలుకు ఇసుక రీచ్ పాయింట్‌కు 50కిలోమీటర్ల దూరం ఉంది. ఈ లెక్కన మిగతా 30కిలోమీటర్లకు కిలోమీటర్‌కు రూ.8లచొప్పున చెల్లించాలి. ఈ లెక్కన 30కిలోమీటర్లకు అదనంగా రూ.4,800లు వినియోగదారుడిపై పడుతుంది. అదే నందికొట్కూరు, వెలుగోడు, డోన్ ఇతర ప్రాంతాలకు ఇసుకను తరలించాలంటే వినియోగదారులకుపై పెనుభారం పడుతుంది. జిల్లాలో కేవలం రెండు పాయింట్లనే ఏర్పాటు చేయడంతో వినియోగదారులపై రవాణా ఛార్జీలు అధికమవుతున్నాయి.

**అక్రమ దారుల్లో ఇసుక రవాణా:**

ఇసుక అక్రమ దారుల్లో రవాణా అవుతోంది. చిన్న చిన్న నిర్మాణాలకు ఇసుక అవసరం అవుతుండటంతో ఇసుక అక్రమ రవాణా యద్ధేచ్ఛగా సాగుతోంది. టన్ను, రెండు టన్నులు అవసరం కావాల్సిన వినియోగదారులను ఆసరాగా చేసుకొని ఇసుక అక్రమ రవాణా దందా చేస్తున్నారన్న విమర్శలు గుప్పుమంటున్నాయి. పంచలింగాల, మామిదాలపాడు, మునగాలపాడు గ్రామాల నుంచి ఇసుకను ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా రవాణా చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి అక్రమ రవాణాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# శ్రీశైలం డ్యామ్ వద్ద కృష్ణమ్మ సోయగాలు

(మొదటి పేజి తరువాయి)

జలాశయానికి చేరింది. దీంతో గురువారం ఉదయం ఎనిమిది గేట్ల ద్వారా నీటి విడుదల చేస్తున్న అధికారులు మరో రెండు గేట్లు ఎత్తి మొత్తం 10 గేట్ల ద్వారా నాగార్జునసాగర్‌కు 2,79,830 క్యూసెక్కుల నుండి విడుదల చేశారు.ఈ మేరకు జల వనరుల శాఖ శ్రీశైలం ప్రాజెక్టు ఎస్ఈ శ్రీరామచంద్రమూర్తి గేట్ల స్విచ్ ఆన్ చేసి నీటి విడుదలను ప్రారంభించారు.కుడిగట్టు విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తి ద్వారా 30,523 క్యూసెక్కులు,ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రంలో 37,882 క్యూసెక్కుల నీటిని అదనంగా విడుదలచేశారు.గురువారం సాయంత్రంసమయానికి డ్యామ్ నీటిమట్టం 884.80 అడుగులు నీటినిల్వసామర్థ్యం 214.3637 టీఎంసీలుగా నమోదైంది.కృష్ణనది పరివాహక ప్రాంతాల నుండి వరద ప్రవాహం ఒకవేళ తగ్గితే గేట్లలో కొన్నింటిని మూసివేయునన్నట్లు అధికారులు పేర్కొన్నారు.

# అపరచాణక్యుడు నాయుడు

(మొదటి పేజి తరువాయి)

సమయానుకూలంగా స్పందించేవాడు. మీరు అదే చేశారు. మీనాక్షి..మేలు..మేలు..ఆపద్కాలంలో పార్టీనే నమ్ముకున్న కార్యకర్తల్లో నెలకొన్న నిరుత్సాహాన్ని పోగొట్టారు. అన్యులకు అవకాశం లేకుండా జాగ్రత్త పడ్డారు. ప్రత్యర్థులను చిత్తు చిత్తు చేశారు. నాయకుడంటే ఇలా ఉండాలి.. అంటూ సాక్షాత్తు పార్టీ అధినేత, ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కర్నూలు జిల్లా ఆదోని టీడీపీ ఇంచార్జీ మీనాక్షి నాయుడుపై ప్రశంసలు కురిపించిన ఘటన చర్చనీయాంశంగా మారింది.

**ఆదోని మేజర్ న్యూస్ :** కర్నూలు జిల్లాలో అత్యధిక జనాభా కలిగిన మున్సిపాలిటీలలో ఆదోని పట్టణం ప్రథమ స్థానం. జిల్లా స్థాయి హోదా కలిగిన పెద్ద నియోజకవర్గం. వ్యాపార రంగంలోనూ రెండవ ముంబాయిగా పేరొందిన ప్రాంతం. ఇక రాజకీయ రంగంలోనూ ప్రత్యేకం. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కూటమిదే ఇక్కడ విజయం. అధికార తెలుగుదేశం పార్టీ ఆదోని నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, ఆదోని టీడీపీ ఇంచార్జీగా ఉన్న మీనాక్షి నాయుడు వైకాపా కాలంలో పార్టీని, పార్టీ కార్యకర్తలు కాపాడుకుంటూ వచ్చారు. ఎన్ని ప్రతికూల పరిస్థితులు ఎదురైనా... ఎదురించి నిలబడ్డారు. తెదేపాను వీడి అప్పటి అధికార వైసీపీ వైపు ఒక్క దేశం కార్యకర్తలు వెళ్లకుండా వారిలో ఎప్పటికప్పుడు మనోధైర్యాన్ని నింపుతూ వచ్చారు. అయినా ఆయనకు ఎన్నికల నాటికి సీటు చేజారిపోయింది. కూటమి ఒప్పందంలో ఆ సీటు కాస్త బిజెపికి దక్కింది. ఎమ్మెల్యే గెలిచెంత బలం లేని బిజెపికి సీటు ఇవ్వడంతో ప్రత్యర్థి పార్టీ నేతలు సంబరాలు చేసుకున్నారు. లక్ష ఓట్ల మెజార్టీతో తమ గెలుపు ఖాయమని పందేంకాశారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఆ పార్టీకి జవసత్వాలుగా నిలిచిన మీనాక్షి నాయుడి సహకారం లేకపోతే కూటమి అభ్యర్థి గెలుపు సాధ్యం కాదని ప్రజలందరూ భావించారు. సీటురాలేదని అసంతృప్తితో నాయుడు పెద్దగా పట్టించుకోడు.... ఇక్కడ బిజెపికి భంగపాటు తప్పదని అందరూ అనుకున్నారు. దీనికి తోడు అభ్యర్థి డాక్టర్ పార్థసారధి స్థానికుడు కాకపోవడం... ఆయనకు ఆదోనిలో పట్టుమని పదిమంది కూడ నమ్మకస్థులు లేకపోవడంతో గెలుపుసాధ్యం కాదని భావించారు.

**నాయుడు గెలిపించుకురా..నిన్ను గుండెల్లో పెట్టుకుంటా.. :** ఈ క్లిష్ట పరిస్థితిని గుర్తించిన పార్టీ అధినేత చంద్రబాబు చక్రం తిప్పారు. మీనాక్షి నాయుడును పిలిపించుకున్నారు. సీటు ఇవ్వకపోవడానికి గల కారణాలను వివరించారు. రాబోయేది మన ప్రభుత్వం.. మనదే ఇక అధికారం... పార్టీ కోసం నీవు చేసే త్యాగం వృధాకానివ్వను. నాయుడు కూటమి అభ్యర్థిని గెలిపించుకొనిరా నిన్ను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానని పార్థసారధి గెలుపు బాధ్యతలను మీనాక్షినాయుడుపై భుజస్కంధాలపై మోపారు. పార్టీ గీతను, మాటను ఎన్నడూ జవ దాటని నాయుడు కూటమి అభ్యర్థి గెలుపులో కీలక భూమిక పోషించారు. అన్నా నీ సహకారం లేకపోతే నేను గెలువలేనని మీనాక్షి నాయుడు కాళ్లు పట్టుకొని ప్రాధేయపడ్డ పార్థసారధికి మీనాక్షి నాయుడు అండగా నిలిచారు. పసుపుదళాన్ని గెలుపు గుర్రం ఎక్కించేంతవరకు శ్రమించారు. రాత్రి పగళ్లు శ్రమించి సరైన వ్యూహంతో ప్రత్యర్థి పార్టీ అభ్యర్థి ఓటమికి ప్రణాళికలు రచించారు. ఆదోనిలో కూటమి అభ్యర్థి గెలుపుకు అన్ని తానై పోరాడి అధినేతకు గెలుపు బహుమతినిచ్చి తన మాటను నిలబెట్టుకున్నారు.



గెలుపుకోసం మీనాక్షి నాయుడు కాళ్లు పట్టుకున్న పార్థసారధి(ఫైల్‌ఫోటో)

**తప్పతగిలేసిన.. పార్థన్న.. ! :**

ఏరుదాటాక మల్లన్న.... ఏరు దాటాకబోడి మల్లన్న..అనే విధంగా ప్రవర్తించారు ఎమ్మెల్యే పార్థసారధి. గెలుపుకోసం సహాయ పడ్డ, సహకరించిన, తనకోసం కష్టపడిన వారందరిని ఏరుదాటక తప్పతగిలేశా రు. ఎవరైతే కూటమిని కూకటి వేళ్లతో పెకలించాలని చూశారో వారినే అక్కున చేర్చుకుంటున్నారు. ఆఖరికి వెన్నుదన్నుగా ఉన్న తెదేపా పార్టీ ఉనికికే ఎసరు పెట్టాలని చూశారు. ఐదేళ్లపాటు అధికార వైసీపీలో ఎన్నో అక్రమా లు, ఎన్నో ఆరాచకాలు.. మితిమీరిన అవినీతికి పాల్పడి సామాన్య ప్రజలను పీడించుకొని తిన్న వైసీపీ నేతలను తన పార్టీలోకి చేర్చుకుంటున్నారు. రోజుకో అవినీతి పరులను ఆహ్వానించి కాషాయం కండువాను కప్పుతున్నారు. తెలుగుదేశాన్ని ముప్పుతిప్పలు పెట్టిన వైసీపీ నేతలను పార్థసారధి చేరదీయడంతో కూటమికే ప్రమాదమని భావించిన మీనాక్షి నాయుడు మేలుకున్నాడు. జెండా పండుగ రోజున ఎమ్మెల్యే కుచ్చిత ఆలోచనను వ్యతిరేకిస్తూ, నాయుడు ఎగురుబావుటా ఎగురవేశారు.



వైసీపీ నుండి బిజెపిలోకి చేర్చుకుంటున్న దృశ్యం

**బిజెపి పార్టీ బలాన్ని పెంచుకోవడానికి ఆదోని నియోజకవర్గంలో నీతిపరులే లేరా..? :** సామాన్య ప్రజలను దోచుకోవడమేకాకుండా తెదేపా నేతలను ముప్పుతెప్పలు పెట్టిన వారికే పార్థసారధి గాలం వేస్తున్నారు. 9 మంది వైసీపీ కౌన్సిలర్లతో రహస్య చర్చలు జరిపారు. ఈ విషయాన్ని పసిగట్టిన నాయుడు స్వాతంత్ర్య దినోత్సవం నాడు కూటమికి జరుగుతున్న అన్యాయంపై ప్రశ్నల వర్షం కురిపించారు. నాయుడు నోట వెలువడిన పలుకులు వైసీపీని వీడి బిజెపిలోచేరాలనుకున్న వారి నోట మాట రాలేదు. ఒకవేళ పార్థసారధిని నమ్ముకొని తాము బిజెపిలో చేరినా తెలుగుదేశం, జనసేన సహకారం లేనిదే ఏ పని జరగదని కషాయ తీర్థం పుచ్చుకోవడం మానేశారు.

**పార్టీకి ద్రోహం చేస్తే.. క్షమించం.. :** ఆదోని నియోజకవర్గంలో జరుగుతున్న విషయాలను నిశితంగా గమనించిన తెదేపా అధిష్టానం మీనాక్షి నాయుడు తీసుకున్న నిర్ణయాన్ని సమర్థించింది. సమయానుకూలంగా స్పందించి పార్టీ పరువును కాపాడడమేకాకుండా కూటమిలో కుంపటిని రగల్చాలని చూసిన పార్థసారధి చర్యలను పసిగట్టారు. ఈ వ్యహారంపై ఎప్పటికప్పుడు ఆ పార్టీ అధినేత పురంధ్రేశ్వరి దృష్టికి తీసుకెళ్లారు. కూటమిని కూల్చే ప్రయత్నాలు ఎవరు చేసినా క్షమించొద్దని, ఇలాంటి చర్యలను కట్టడి చేయాలని ఆమెకు సూచించారు. దీంతో పార్థసారధి పరిస్థితి కుడితిలోపడ్డ బల్లిలా మారింది. నాటి నుంచి ఈ రోజుదాక ఆ పార్టీ కండువా కప్పుకోవడానికి ఎవరు ముందుకురాని పరిస్థితి ఏర్పడింది. పదవి యోగాన్ని కల్పించిన కూటమికే ఏసరు పెడితే పరిణామాలు తీవ్ర రూపం దాల్చే ప్రమాదం ఉందని భావించిన ఎమ్మెల్యే మౌనం వహించారు. అయితే మరోవైపు అధికారం ఉంది కదా అని ఆయన సొంత పార్టీ నేతలు అవినీతి ద్వారాలను తెరిచారు. ఏది ఏమైనా మీనాక్షి నాయుడు సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకొని పార్టీ అధినేత చంద్రబాబు చేత శభాష్ అనిపించుకున్నారు. ఆదోనిలో తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకున్నారు. దీంతో తెదేపా శ్రేణులు ఇక ఆదోని టీడీపీ ఇంచార్జీ మీనాక్షి

# కౌమారదశలో విద్యార్థుల్లో చైతన్యం పెరగాలి

## వైద్యురాలు డాక్టర్ .భావన రెడ్డి



**బండి ఆత్మకూరు రూరల్ , మేజర్ న్యూస్ :** కౌమారదశ విద్యార్థులు వారి పెరుగుదల సమయం లోనే విద్యతో పాటు సామాజిక అంశాలపై తగిన చైతన్యాన్ని పెంచుకోవాలని బండి ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ భావన రెడ్డి తెలిపారు. కౌమారదశ వారి ఆరోగ్యంపై మండలంలోని యర్ర గుంట్ల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు భావన రెడ్డి మాట్లాడుతూ కౌమార దశలో ఉన్న పిల్లలు మానసిక ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా కౌమారులు 10 నుండి 19



సంవత్సరాల వయసు ఉన్న బాలబాలికలలో జీవన నైపుణ్యం పెంపొందించడం ద్వారా ఒత్తిడిని అధిగమించడంతోపాటు, భావోద్వేగాలను నియంత్రించి, ఆత్మ స్థైర్యాన్ని పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. కౌమార దశలో ఒత్తిడికి గురి కాకుండా పాఠశాల దశలోనే నిర్దేశిత లక్ష్యాలను సాధించేలా తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులను చైతన్యవంతులు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ,ఎమ్ఎల్ హెచ్ పి థెరిసా,ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### శైవ క్షేత్ర దేవాలయాల్లో

# వీరశైవ లింగాయితీలకు ప్రాధాన్యత ఇవ్వాలి

**హొళగుంద,మేజర్‌న్యూస్‌:** ఆంధ్రా రాష్ట్రంలోని శైవ క్షేత్ర దేవాలయాల్లో వీరశైవ లింగాయితీకు ప్రాధాన్యతను ఇవ్వాలని వీరశైవ లింగాయితీ యువ వేదిక అధ్యక్షుడు గడిగే రుద్రగౌడ ప్రభుత్వాన్ని కోరారు. ఉమ్మడి కర్నూల్ జిల్లాలోని శ్రీశైలం మల్లికార్జున దేవాలయం,కడప జిల్లాలోని రాయచోటి వీరభద్రేశ్వరస్వామి,అనంతపురం జిల్లా ఉండబండ వీరభద్రేశ్వరస్వామి దేవాలయం ఇలా రాష్ట్రంలో ఉన్న ప్రతి శైవ క్షేత్ర దేవాలయాల్లో వీరశైవ లింగాయితీలకు కమిటిలలోను,అర్చక వృత్తిలోను,నామినేటెడ్ పదవుల్లోను ప్రాధాన్యతను కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఆంధ్రా రాష్ట్రంలో వీరశైవ లింగాయితీల సమాజం రాజకీయంగా వెకబాటులోఉన్నారని కావునా శైవ క్షేత్ర దేవాలయాల్లోనైనా ప్రాధాన్యతను కల్పించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు.

# క్రీడలతోనూ ఉన్నత స్థానాలకు ఎదగవచ్చు



ట్రోఫీ అందజేస్తున్న దృశ్యం

**కల్లూరు, మేజర్‌న్యూస్:** చదువుతోపాటు క్రీడలతోనూ ఉన్నత స్థానాలకు ఎదగవచ్చని కార్పొరేట్ ట్రైనర్ దినేష్ ఆచార్య, రవీంద్ర ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ కే. ఈ. శ్రీనివాసమూర్తి అన్నారు. గురువారం రవీంద్ర ఇంజనీరింగ్ కళాశాలలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేజర్ ధ్యాన్‌చంద్ హాకీ క్రీడలో దేశానికి అనేక పతకాలు సాధించారన్నారు. విద్యార్థులు ఆయన స్ఫూర్తితో జీవితంలో రాణించాలన్నారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విద్యార్థినిలకు ట్రోఫీలు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఉషశ్రీ, కళాశాల మేనేజ్‌మెంట్ ప్రతినిధి మోహన్‌కుమార్ పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రి ప్రధాన దారి తెరవాలి

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:**నగరంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాల ప్రధాన దారిని తెరవాలని వ్యాపారస్తుల సంక్షేమ సంఘం నాయకులు కోరారు. గురువారం నగర పాలక సంస్థ మేనేజర్ చిన్నరాముడుకు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వాసుపత్రి ఎదురుగా ఉన్న టీజీవీ కాంప్లెక్స్‌లో వ్యాపారాలు చేసుకుంటూ తాము జీవనోపాధి పొందుతున్నామని, అయితే ఆసుపత్రి బయట అనధికారింగా కొందరు దళారులు బండ్లను అద్దెకు ఇచ్చుకుంటున్నారని ఫిర్యాదు చేశారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రధాన దారి తెరచి అనధికార వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండి

## బండి ఆత్మకూరు ఎస్సై జగన్మోహన్



సంతజూటూరు ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ జగన్మోహన్

**బండి ఆత్మకూరు రూరల్, మేజర్ న్యూస్ :** సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బండిఆత్మకూరు ఎస్సై జగన్మోహన్ తెలిపారు. సంతజుటూరు గ్రామ ప్రజలకు గురువారం సాయంత్రం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై జగన్మోహన్ మాట్లాడుతూ తక్కువ సమయంలో ఎక్కువ ఆదాయం వస్తుందని ఆశపడి సైబర్ నేరగాళ్ళ ఉచ్చులో పడి ప్రజలు మోసపోతున్నారన్నారు. అలాగే కొత్త చట్టాలపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఆన్లైన్ గేములు, చెడు వ్యసనాలు పట్ల యువత దూరంగా ఉండాలని, రోడ్డు ప్రయాణం చేసేటప్పుడు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని తెలిపారు.గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన,బెల్ట్ షాపులు నిర్వహించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వీరితో పాటు పోలీసు సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సీం పర్యటనకు ఏర్పాట్లు పకడ్బందీ చేయండి

## – జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఈ నెల 31వతేదీన పత్తికొండ మండలం పుచ్చకాయలమడ గ్రామంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్న సందర్భంగా ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ సీఎం పర్యటనపై జిల్లా అధికారులు, ఆర్డీవోలు, తహసీల్దార్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీఎం 31న గన్నవరం ఎయిర్‌పోర్టు నుంచి కర్నూలు ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారన్నారు. అనంతరం పుచ్చకాయలమడ గ్రామంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ప్రజావేదిక కార్యక్రమంలో గ్రామస్తులతో మాట్లాడతారని తెలిపారు. పర్యటన సందర్భంగా జిల్లా అధికారులకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలన్నారు. ఎక్కడా ఎలాంటి పొరపాట్లు జరుగుకూడదన్నారు. గ్రామంలో పారిశుధ్యం, తాగునీరు, టాయిలెట్లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రోటోకాల్ ప్రకారం వైద్యసిబ్బంది, అంబులెన్స్ లను ఏర్పాట చేయాలన్నారు. హెలిప్యాడ్, సభాప్రాంగణం,



కాన్వాయ్‌లలో అగ్నిమాపక వాహనాలు, ఫైర్ టీమ్‌లను ఏర్పాటు చేయాలన్నారు. తహసీలార్దులు అందరూ వారికి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలన్నారు. జేసీ బి.నవ్య, పత్తికొండ ఆర్డీవో రామలక్ష్మి సీఎం పర్యటన సందర్భంగా చేస్తున్న ఏర్పాట్లను వివరించారు. టెలికాన్ఫరెన్స్‌లో ఎస్పీ బిందుమాధవ్, కర్నూలు ఆర్డీవో శేషిరెడ్డి, ఆదోని ఆర్డీవో విశ్వనాథ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# ఆక్రమిత భూమి స్వాధీనం



**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని అక్రమ కట్టడాలు కట్టారంటూ జెసిబి తో ఆక్రమణలను తొలగించి భూమిని స్వాధీనం చేసుకున్నారు. తాసిల్దార్ వెంకటరమణ తెలిపిన వివరాల మేరకు ఓర్వకల్లు మండలం ఓర్వకల్లు గ్రామంలో సర్వేనెంబర్202 లో శంకర్ రెడ్డి ఎకరా పది సెంట్లు ప్రభుత్వ భూమి ఆక్రమించుకున్నారని ఆరోపణలు రావడంతో సర్వే చేసి ఆక్రమణకు గురైన భూమిని ఓర్వకల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ వారి సిబ్బంది సహాయంతో ఆక్రమణలను కూల్చివేసి స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఆయనతోపాటు సర్వేరు జయరాంవీఆర్వో కృష్ణదేవరాయలు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి లారీ నడుపుతున్న డ్రైవర్‌పై కేసు నమోదు




పోలీసుల అదుపులో లారీ

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్:** మద్యం సేవించి లారీ నడుపుతున్న లారీ డ్రైవర్ సుదర్శన్ రెడ్డి ఈనెల 28వతేదీన మధ్యం మైకంలో ప్రసాద్ ట్రాన్స్‌పోర్టుకు చెందిన లారీ నడుపుతుండగా కోవెలకుంట్ల పోలీసులు గస్తీ తిరుగుతుండగా డ్రైవర్‌పై నిఘావుంచి మధ్యం సేవించినట్లు గుర్తించడంతో వెంటనే అదుపులోకి తీసుకొని డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసిన ట్లు ఎస్ఐ మల్లికార్జున రెడ్డి తెలిపారు. లారీ డ్రైవర్‌కు వెంటనే బ్రీత్ అనలైజర్‌తో తనిఖీ చేయగా 360 పాయింట్లు వచ్చిందన్నారు. డ్రైవర్‌పై కేసు నమోదు చేసి సదరు లారీ డ్రైవర్‌పై కేసు నమోదు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించామన్నారు. అదేరోజు కోవెలకుంట్ల కోర్టులో హాజరు పరుచగా లారీ డ్రైవర్‌కు 30 రోజులు జైలుశిక్ష, రూ.5వేలు జరిమానా విధించినట్లు ఎస్ఐ తెలిపారు. రాత్రి గస్తీ తిరుగుతున్న కోవెలకుంట్ల బీట్ కానిస్టేబుల్ అయిన కె.ఇంతియాజ్ హుసేన్ మరియు డీసీ సుధీర్‌లు విధి నిర్వహణలో బాగా పనిచేసి లారీ డ్రైవర్‌ను అరెస్టు చేయడంతో ప్రజల ప్రాణాలు కాపాడినందుకు జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా అభినందించి రివార్డు ప్రకటిం చినట్లు సీఐ హనుమంతు నాయక్ తెలిపారు.

# పేదల జీవితాలను కాపాడండి..

## – మట్కా, కర్ణాటకమద్యం, కల్తీ కల్లులో మునిగిపోయిన బానిసలు

## – వాటిని అరికట్టాలంటూ యస్ఐకు వినతి

**కోసిగి మేజర్ న్యూస్:** రెక్కాడితేగాని డొక్కాడని జీవితాలను, వారి కుటుంబాలను కాపాడండి మహోప్రభూ అంటూ బిజెపి జెంనరల్ సెక్రెటరీ తిక్కన్న, బిజెపి నాయకులు నర్సన్న యస్ఐ చంద్రమోహన్‌కు వినతిపత్రం అందజేశారు. ముఖ్యంగా వందగల్లు గ్రామంలో కర్ణాటకమద్యం, మట్కా జోరుగా కొనసాగుతుందన్నారు. దానితోపాటు వందగల్లులో కల్తీకల్లు విక్రయిస్తున్నారన్నారు. ఈ కల్తీకల్లుకు యువకులు బానిసలై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. కర్ణాటక మద్యాన్ని సేవిస్తూ జూదం, మట్కాలతో గ్రామంలో కళకళలాడుతుందన్నారు. మట్కా మహమ్మారిలో పేదల జీవితాలు నాశనమై, అప్పులపాలై గ్రామాలవదిలి వదిలి వెళ్ళిపోయారన్నారు. హైడ్రోజన్, క్లోరోఫాం వంటి రసాయనాలద్వారా తయారుచేసిన కల్తీకల్లును వందగల్లులో అమ్ముతున్నారన్నారు. వీటిని అరికట్టాలంటూ లోకాక్తులను రాష్ట్ర హోంమంత్రి దృష్టికి కూడా తీసుకెళ్ళడం జరిగిందన్నారు. కావున యస్ఐ స్పందించి పేదల జీవితాలు నాశనం చేస్తున్న మట్కా, కల్తీకల్లు కర్ణాటకమద్యంపై ఉక్కుపాదంమోపి కుటుంబాలను కాపాడాలని కోరారు.

# నాటుసారా బట్టీలపై దాడులు

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని రాంపల్లి గ్రామ సమీపంలోని బొగ్గుల గుట్ట వద్ద గురువారం పోలీసులు నాటుసారా బట్టీలపై ఆడులు నిర్వహించారు. ఈ దాడుల్లో వెయ్యి లీటర్ల బెల్లం ఊటను ధ్వసం చేశారు. 5లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా తుగ్గలి ఎస్ఐ క్రిష్ణమూర్తి మాట్లాడుతూ ఎవరైనా సాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నాటుసారా తయారీ, అమ్మకం చట్టరీత్యా నేరామన్నారు.



బెల్లం ఊటను ధ్వంసం చేస్తున్న దృశ్యం

### పొద్దుతిరుగుడు పంటలో

# సస్య రక్షణ చర్యలు చేపట్టాలి

**బేతంచెర్ల, మేజర్‌న్యూస్ :** పొందుతిరుగుడు పంటలో సస్య రక్షణ చర్యలు తప్పనిసరి అని నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రం పొద్దుతిరుగుడు శాస్త్రవేత్త వెంకట రమణమ్మ అన్నారు. హెచ్ కొట్టాల గ్రామం లోని పరమేశ్వరుడు పొద్దుతిరుగుడు పంటను పరిశీలించారు. పంటను శనగ పచ్చ పురుగు మరియు పొగకు లద్ద పురుగు పొద్దుతిరుగుడు పువ్వును ఆశించి నష్ట పరుస్తుందని అన్నారు. ఈ పురుగుల నివారణకు %జుఝఎవష్ఱఅ ఎవఅఓశీఖ్వ% అనే పురుగు మందును పిచికారి చేసుకోవాలి, పిచికారి చేసుకోవడానికి వీలు కాకుంటే పురుగులను కూలిల ద్వారా ఏరివేత చేసి నాశనం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ మధు , అగ్రికల్చర్ అసిస్టెంట్ వేణు మరియు రైతులు పాల్గొన్నారు.

# శభాష్‌పురం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా చేస్తాం



మాట్లాడుతున్న పుష్పావతి

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండలంలోని శభాష్‌పురం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా చేస్తామని సర్పంచ్ గూటిపల్లి పుష్పావతి, వైసీపీ నాయకులు గూటిపల్లి రవి అన్నారు. గురువారం గ్రామంలో వారు విలేఖరులతో మాట్లాడారు. గ్రామంలో ఇప్పటికే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టి ఆదర్శ గ్రామంగా నిలుపుతామన్నారు. గ్రామంలో తాగునీరు, మురికినీటి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు తెలిపారు. మాజీ సర్పంచ్ హనుమంతు, ఎంపీటీసీ రామాంజినమ్మలు కూడా గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు.

# గృహ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఆదిమూలపు సతీష్



ఆదిమూలపు సతీష్‌తో వైసీపీ నాయకులు

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** కోడుమూరు నియోజకవర్గంలోని దిగువపాడు గ్రామానికి చెందిన శివశంకర్‌రెడ్డి గృహ ప్రారంభోత్సవంలో కోడుమూరు నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి ఆదిమూలపు సతీష్ గురువారం పాల్గొన్నారు. అనంతరం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వీరభద్రారెడ్డి, చంద్రారెడ్డి, రామచంద్రారెడ్డి, చిన్నభద్రరడ్డి, పాండురంగారెడ్డి, ఎంపీటీసీ క్రిష్ణవేణి, వెంకయ్యపల్లి ఎల్లమ్మ మాజీ చైర్మన్ మహేశ్వరరెడ్డి, సంపత్, దస్తగిరి, వినోద్‌కుమారెడ్డి, కోటిశ్వరరెడ్డి, సుంకన్న పాల్గొన్నారు.

# నేడు ఆర్‌యూలో వనమహోత్సవం

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న వనమహోత్సవ కార్యక్రమానికి వేదిక కర్నూలు జిల్లాలో రాయలసీమ విశ్వవిద్యాలయాన్ని ఎన్నుకున్నట్లు వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎన్.వెంకటేశ్వర్లు గురువారం తెలిపారు. ఇందుకు సంబంధించి అటవీ శాఖ నుంచి ఉత్తర్వులు అందినట్లు తెలిపారు. శుక్రవారం పల్నాడు జిల్లాలో సీఎం చంద్రబాబునాయుడు వనమహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఆర్‌యూలో జరిగే వనమహోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, జడ్పీ చైర్మన్, ఎంపీ, ఎమ్మెల్యే, జిల్లా స్థాయి అధికారులు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు.

# పూజలో పాల్గొన్న గౌరు దంపతులు



గౌరు దంపతులను సత్కరిస్తున్న దృశ్యం

**కల్లూరు, మేజర్‌న్యూస్:** కల్లూరు మండల పరిధిలోని చిన్నటేకూరు గ్రామంలోని గోశాలలో హిమాలయస్వామిని పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి, నందికొట్కూరు టీడీపీ సీనియర్ నాయకులు గౌరు వెంకటరెడ్డి దంపతులు గురువారం దర్శించుకున్నారు. గోశాలలో జరిగిన ప్రత్యేక పూజల్లో వారు పాల్గొన్నారు. హిమాలయస్వామిజీ గౌరు దంపతులను శాలువ, శ్రీకృష్ణుడి విగ్రహంతో సత్కరించారు.

# రియా ఫెర్టిలటీ టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ ప్రారంభం

## – హాజరైన మాజీ ఎంపీ టీజీ వెంకటేష్, పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి



ఫెర్టిలిటీ సెంటర్‌ను ప్రారంభిస్తున్న టీజీ వెంకటేష్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** కర్నూలు నగరం బిర్లాగేట్‌లో సీఎన్ హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ కె.రాజశేఖర్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన రియా ఫెర్టిలిటీ టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ గురువారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ప్రముఖులు మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు గౌరు వెంకటరెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ పిల్లలు సైకలాజికల్‌గా ఇబ్బందులకు గురికాకుడా కాపాడుకోవడానికి ఇలాంటి సెంటర్‌ను ప్రజలకు అందుబాటులో తీసుకరావడం అభినందనీయమన్నారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి మాట్లాడుతూ ప్రతి స్త్రీ తల్లి కావాలని ఆశపడుతుందని, అయితే కొన్ని కారణాల వల్ల మాతృత్వానికి దూరం కావాల్సి వస్తుందన్నారు. అలాంటి వారికి ఈ సెంటర్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఇన్‌ఫర్టిలీటీ స్పెషలిస్ట్ డాక్టర్ ఆర్.శ్రావ్య మాట్లాడుతూ డాక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో గత 30ఏళ్లుగా కర్నూలు ప్రజలకు సీఎన్ హాస్పిటల్ ద్వారా వైద్యసేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్.తిలక్‌మహేష్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలుగుభాష అమృతంతో సమానం



బహుమతులు అందజేస్తున్న దృశ్యం

**కల్లూరు, మేజర్‌న్యూస్:** తెలుగుభాష అమృతంలో సమానమని కల్లూరు మండల విద్యాధికారి ఎం.శ్రీనివాసులు అన్నారు. కల్లూరు అర్బన్ పరిధిలోని షరీన్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం తెలుగుభాష దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ తెలుగుభాష తల్లి లాంటిదన్నారు. మాతృభాషను ఎక్కడకు వెళ్లి మరువకూడదన్నారు. దేశభాషలందు తెలుగు లెస్స అని శ్రీకృష్ణదేవరాయలు తెలుగుభాష అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ఏసుదాసు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగుభాషా దినోత్సవం వేడుకలు




**కల్లూరు మేజర్‌న్యూస్ :** శ్రీ చైతన్య కె4 బ్రాంచ్ పాఠశాలలో తెలుగు వ్యవహారిక భాషా ఉద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి జయంతిని పురస్కరించుకొని ఆర్ఐ రామాంజనేయులు ప్రిన్సిపల్ సుహాసిని, తెలుగు హెచ్ ఓ డి తిమ్మరాజు అధ్యక్షతన తెలుగు భాషా దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ని భాషలు నేర్చునా తెలుగు భాషను మరవకూడదని దేశభాషలందు తెలుగు లెస్స అని తెలుగు భాషను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి తెలుగు పౌరుడి అనే అన్నారు. ఆధునిక తెలుగు భాష నిర్మాతల్లో ముఖ్యుడు ఉపాధ్యాయుడు చరిత్ర శాసన పరిశోధకుడు వక్తా విద్యావేత్త గిడుగు వెంకట రామమూర్తి జన్మదినం రోజున ప్రతి సంవత్సరం తెలుగు భాష దినోత్సవం జరుపుకుంటున్నామని విద్యార్థులకు తెలియజేశారు తెలుగు సాహిత్యాన్ని సరళీకరించి తెలుగు తీయదనాన్ని సామాన్యుడికి చేరువ చేసేందుకు ఆయన ఎనలేని కృషి చేశారని పిడుగు రామ్మూర్తి ఆంధ్ర దేశమంతా సంచరిస్తూ భాషా విద్య శాసన పరిశోధన చరిత్ర పరిశోధనలకు సంబంధించిన ఎన్నో ఉద్యమాలను చేపట్టారు దేశభాషలందు తెలుగు లెస్స అని శ్రీకృష్ణదేవరాయలు చెప్పిన చెయ్యెత్తి జై కొట్టు తెలుగోడా గతం ఎంతో ఘన కీర్తి గలవాడా అనే వేములపల్లి గీత మాలపించిన తెలుగువారి రోమాలు నిక్క పోడ్చుకుంటాయని తెలుగు భాష లోని మాధుర్యాన్ని చిన్నతనం నుంచే ఆస్వాదించడం అలవాటు చేసుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు గిడుగు రామ్మూర్తి వేషధారణలో సాంప్రదాయ దుస్తులను ధరించి అందరినీ ఆకట్టుకున్నారు . ఈ కార్యక్రమంలో పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు లక్ష్మీ రాణి తులసమ్మ పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడల్లో అంతర్జాతీయ స్థాయికి ఎదగాలి

## – నంద్యాలలో క్రీడా దినోత్సవ సంబరాలు



క్రీడా దినోత్సవ ర్యాలీని ప్రారంభిస్తున్న డాక్టర్ రామకృష్ణారెడ్డి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాలలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని క్రీడా భారతి, వివిధ కళాశాలలు, సంస్థలు క్రీడా దినోత్సవ సంబరాలతో పాటు హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ జయంతి పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. క్రీడాభారతి ఆధ్వర్యంలో నిర్వహించిన 3కె రన్‌ను నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, క్రీడాభారతి రాయలసీమ జోనల్ అధ్యక్షులు డాక్టర్ రామకృష్ణారెడ్డిలు ప్రారంభించారు. ఈకార్యక్రమానికి క్రీడాభారతి జనరల్ సెక్రటరీ సుధాకర్, క్రీడా భారతి అధ్యక్షులు సుధాకర్, తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాల క్రీడల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించినందుకు ఆనందంగా ఉందన్నారు. క్రీడలకు మరింత సహకారం అందిస్తామన్నారు. డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ క్రీడా భారతి ఆధ్వర్యంలో క్రీడలను కిందిస్థాయి నుంచి ఒలంపిక్స్‌కు తీసుకుని వెళ్లడమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. శాంతినికేతన్ సుధాకర్ మాట్లాడుతూ క్రీడల కోసం మా విద్యాసంస్థలు ఎప్పుడూ కూడా ముందుంటాయన్నారు. ఈకార్యక్రమంలో నిర్వాహకులు హేమంత్ రెడ్డి, మహేశ్వరి, రమేష్, రమణ, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

గురురాజ పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవం :పట్టణంలోని గురురాజా పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలను నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని శ్రీగురురాఘవేంద్ర విద్యాసంస్థల డైరెక్టర్ మౌలాలిరెడ్డి, షేక్షావలిరెడ్డిలు పాల్గొని ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా



గురురాజ పాఠశాలలో క్రీడా ర్యాలీని ప్రారంభిస్తున్న డైరెక్టర్లు

వారు మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే క్రీడల పట్ల అవగాహన కలిగి ఉండి క్రీడా పోటీల్లో పాల్గొనాలన్నారు. నేటితరం యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకుని ద్యాన్‌చంద్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్, కార్యదర్శి రమేశ్, వ్యాయామ ఉపాధ్యాయులు, సభ్యులు పాల్గొన్నారు.




ర్యాలీని ప్రారంభిస్తున్న ఎన్ఎండి ఫిరోజ్, డాక్టర్ రవికృష్ణ

**శ్రీరామకృష్ణ డి కళాశాలలో :** నంద్యాల పట్టణంలోని శ్రీరామకృష్ణ డిగ్రీ కళాశాలలో కళాశాల డైరెక్టర్ హేమంత్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని క్రీడా దినోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈసందర్భంగా హేమంత్‌రెడ్డి మాట్లాడుతూ ముందుగా అందరికి జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకోవడం సంతోషంగా ఉందని ప్రతి క్రీడాకారుడిని మనం



శ్రీరామకృష్ణ పిజి కళాశాలలో క్రీడా పోటీలలో పాల్గొన్న వారికి సత్కారం చేసిన దృశ్యం

గౌరవించాలన్నారు. చదువుతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని మేజర్ ధ్యాన్‌చంద్ పుట్టిన రోజు సందర్భంగా జరుపుకుంటామన్నారు. ఒలింపిక్స్ క్రీడల్లో మన దేశానికి మూడు బంగారు పతకాలు అందించిన గొప్ప క్రీడాకారుడు అన్నారు. క్రికెట్‌కు అంతగా వైభవం లేనిరోజుల్లో హాకీ క్రీడ ద్వారా ఇండియా పేరు ప్రతిష్టలను అంతర్జాతీయంగా చాటి చెప్పారన్నారు. అనంతరం కళాశాలలో నిర్వహించిన వాలీబాల్, కబడ్డీ, షటిల్ బ్యాడ్మింటన్, క్రికెట్, తదితర క్రీడలలో పాల్గొన్న వారికి బహుమతులు అందజేశారు.




క్రీడల్లో రాణించిన క్రీడాకారులకు సన్మానం చేసిన దృశ్యం

**జాతీయ క్రీడా దినోత్సవ ర్యాలీ :** నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులతో ధ్యాన్‌చంద్ పుట్టిన రోజు సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకుని ర్యాలీని టెక్కె మార్కెట్ యార్డు నుంచి పద్మావతినగర్ స్టేడియం వరకు జరిగింది. ఈర్యాలీని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, ఐఎంఏ మాజీ అధ్యక్షులు, జిల్లా ఒలింపిక్ కమిటీ మాజీ చైర్మన్ డాక్టర్ రవికృష్ణ, డిప్యూటీ డీఈఓ, మహమ్మద్ బేగ్, ఎంఈఓ శివరామ కృష్ణ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈసందర్భంగా పిరోజ్ మాట్లాడుతూ భవిష్యత్తులో నంద్యాలలో జరిగే మరిన్ని క్రీడలకు విజయవంతం కావడానికి సహకరిస్తామన్నారు. ఈకార్యక్రమంలో రాజు, స్కూల్ గేమ్స్ సెక్రటరీ శివకుమార్, ఏపీ పీఈటీఎఫ్ ఏపీ జిల్లా కార్యదర్శి రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం..!

- ప్రభుత్వం ఏర్పడి 90 రోజులే అయ్యింది.. వైసీపీ వాళ్లకు అప్పుడే తొందరెందుకు?
- ఈ ప్రాంత రైతులు నష్టపోకుండా ప్రతి ఎకరాకు నీళ్లు తెచ్చే బాధ్యత తీసుకుంటా
- వైసీపీ ప్రభుత్వం రివర్స్ టెండరింగ్ పేరిట ప్రాజెక్టులను నాశనం చేసింది
- పార్టీ ఉనికిని కాపాడుకోవడానికి వైసీపీ నాయకులు ఏదేదో మాట్లాడుతున్నారు
- మెగా టెక్స్‌టైల్స్ పార్క్, జీడిపీ, జీఆర్పీ ప్రాజెక్టుల నిధులు కోసం సీఎంకు వినతి
- ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి

**ఎమ్మిగనూరుటౌన్, మేజర్‌న్యూస్ :** ఎన్నికల ముందు ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని రానున్న రోజుల్లో తప్పకుండా నెరవేరుస్తాం అని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వరరెడ్డి అన్నారు. గురువారం ఆయన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటై కేవలం 90 రోజులే అయ్యింది అప్పుడే ఇక్కడి వైసీపీ నాయకులు తొందరపడుతున్నారని ఆయన ఎద్దేవ చేశారు. బనవాసి వద్ద టెక్స్ టైల్ పార్క్ తో పాటు మెగా టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటు, ఎమ్మిగనూరు నుంచి కర్నూలు ప్రాంతానికి వెళ్లేందుకు రవాణా సమయాన్ని తగ్గించేందుకు బళ్లారి – కర్నూలు వయా ఎమ్మిగనూరు ఫోర్ లైన్ రోడ్డు ఏర్పాటు అదేవిధంగా కర్నూలు – మంత్రాలయం వయా ఎమ్మిగనూరు రైల్వే లైన్ కోసం డిపిఆర్ స్థాయి నుంచి ముందుకు తీసుకెళ్లేందుకు సీఎం చంద్రబాబుకు ప్రతిపాదనలు ఇచ్చినట్లు తెలిపారు. బనవసిలో రాష్ట్రంలో ఎక్కడాలేని లైవ్ స్టాక్ ఏర్పాటు కోసం సెంట్రల్ స్కీంతో ప్రతిపాదనకు సీఎంకు విన్నవించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. దీని ద్వారా లాజిస్టిక్ సమస్య తీర్చేందుకు, మరోవైపు చేనేత వర్గాలకు చేతినిండా పని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని


మాట్లాడుతున్న బివి జయనాగేశ్వరరెడ్డి

పేర్కొన్నారు. గతంలో గాజులదిన్నె ప్రాజెక్టు ద్వారా రూ.144 కోట్లతో పట్టణానికి తాగునీటి స్కీంను తీసుకొస్తే దాన్ని వైసిపి ప్రభుత్వం సర్వనాశనం చేసిందని మండిపడ్డారు. అయితే మళ్ళీ ఇదే స్కీముకు ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం శుభపరిణామని అన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే పట్టణానికి 24 గంటల పాటు ప్రజలకు తాగునీరు అందించే అవకాశం ఉంటుందన్నారు. గత ప్రభుత్వం జిడిపి ఒక మీటర్ ఎత్తును గత పాలకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం పెంచుకున్నారని విమర్శించారు. గురు రాఘవేంద్ర ప్రాజెక్టును గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన సంగతి అందరికీ తెలుసన్నారు. మోటార్లు, కాపర్ వైర్లు దొంగలించిన పరిస్థితుల వరకు వచ్చిందని, ఈ ప్రాజెక్టును పరిశీలించిన వైసిపి నాయకులు వారి ప్రభుత్వం చేసిన తప్పిదాన్ని కప్పిపుచ్చి ఎలాంటి అవగాహన లేకుండా మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. టిడిపి పాలనలో పులిచింత లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 2014-19 లో 4వేల ఎకరాలకు గాను ఏడాదికి 3500 ఎకరాలకు టిడిపి ప్రభుత్వం సాగునీరు అందించిందని, అదే వైసిపి ప్రభుత్వంలో 2019-24వరకు కేవలం 1000 ఎకరాలకు మాత్రమే నీరు అందించి చేతులు దులుపుకున్నారని ఆయన గుర్తు చేశారు. అలాగే చిలకలడోన లెఫ్ట్ ద్వారా 4 వేలకు పైగా ఎకరాలు ఉంటే 2014-19 వరకు 2800 ఎకరాలకు నీరు అందించామని, అదే వైసీపీ ప్రభుత్వంలో 2019-24లో కేవలం 1000 ఎకరాలకు మాత్రమే నీరు అందించిందని, అలాగే సోగునూరు లిఫ్ట్ కింద 4683 ఎకరాలు ఉంటే 2014-19 టీడీపీ హయంలో 3900 ఎకరాలకు సాగునీరు అందిస్తే 2019- 24 వైసీపీ ప్రభుత్వంలో కేవలం 1500 ఎకరాలకు మాత్రమే సాగునీరు అందించారని ఎమ్మెల్యే వివరించారు. రైతులకు ఏ ప్రభుత్వం మేలు చేస్తుందో ప్రజలకు ఇట్టే అర్థమవుతుంది అన్నారు. ఇప్పటికైనా బురదజల్లే కార్యక్రమాలు మానుకోవాలని హితవు పలికారు. వైసీపీ పాలనలో అదోగతి పాలైన రాష్ట్రాన్ని సీఎం చంద్రబాబు తన అపార అనుభవంతో రాష్టాన్ని గాడిలో పెట్టే పనిలో నిమగ్నం అయ్యారని అలాంటి ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని బీవీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

### శ్రీ రాజరాజేశ్వరి పాఠశాలలో
## ఘనంగా తెలుగు భాషా, క్రీడా దినోత్సవం

**గడివేముల, మేజర్‌న్యూస్:** గడివేములలోని శ్రీ రాజ రాజేశ్వరి ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం మరియు క్రీడా దినోత్సవం చాలా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథి పాఠశాల కరస్పాండెంట్ శ్రీ ఎం. రామేశ్వర రావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈరోజు తెలుగు భాషా దినోత్సవం మరియు క్రీడా దినోత్సవం రెండు ఒకేరోజు కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం భారత హాకీ క్రీడాకారుడైన ధ్యాన్చంద్ గౌరవ సూచకంగా అతని పుట్టిన రోజున ఈ క్రీడా దినోత్సవం జరుపుకుంటారని. ఈ దినోత్సవమును భారతీయ క్రీడాకారులు ప్రతి సంవత్సరము ఒక పండుగగా జరుపుకుంటారు. ఈ రోజున ఉత్తమ క్రీడాకారులకు శిక్షకులకు అవార్డులు ఇచ్చి గౌరవిస్తారు. శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే క్రీడలు చాలా ముఖ్యం అలాగే ఇది మన విద్యలో ముఖ్యమైన అంశం. తదనంతరం తెలుగు




భాష దినోత్సవము మరియు క్రీడా దినోత్సవం సందర్భంగా జరిపిన వ్యాసరచన పోటీలలో, స్పీచ్ లలో, ఆటలలో గెలుపొందిన వారికి ప్రధానోపాధ్యాయుల చేతులు మీదుగా బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ యం. రామేశ్వర రావు , A.O యం.బి.యన్ రాఘవేంద్రరావు గారు, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, క్రీడా ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలుగుభాషాభివృద్ధికి కృషి చేద్దాం : డీఆర్వో



**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** తెలుగుభాష అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి కె.మధుసూదన్‌రావు పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గిడుగు వెంకటరామమూర్తి పంతులు జయంతి సందర్భంగా తెలుగుభాష దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించ29కెఎన్ఎల్19: నివాళులర్పిస్తున్న దృశ్యంారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిడుగు రామమూర్తి తెలుగుభాష అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. అటువంటి మహనీయుని జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఇతర భాషలతోపాటు తెలుగుభాషకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అనంతరం టీజీవీ కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓటుబయ్య, కేవీఆర్ కళాశాల తెలుగు ఉపాధ్యాయురాలు పార్వతిదేవిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చిరంజీవి, జిల్లా పర్యటక అధికారి విజయ, జిల్లా స్థాయి అధికారులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## దేశభాషలందు తెలుగు లెస్స
### ఘనంగా తెలుగు భాష దినోత్సవం వేడుకలు



**ఓర్వకల్లు, మెజర్‌న్యూస్ :** దేశభాషలందు తెలుగు లెస్స అని శ్రీకృష్ణదేవరాయలు చెప్పినా గతం ఎంతో ఘన కీర్తి గలవాడా అనే వేములపల్లి గీతం ఆలపించిన తెలుగువారి రోమాలు నిక్క పోర్చుకుంటాయని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలతో పాటు మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలో తెలుగు భాష వాడుక భాషా ఉద్యమానికి ఆధ్యులు బహుముఖ ప్రజ్ఞాశాలి గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా తెలుగు భాష దినోత్సవం వేడుకలు,జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో 22 అధికారిక గుర్తింపు కలిగిన భాషల్లో ఒకటిగా వెలుగు పొందుతున్న తెలుగు భాషకు మూలం ద్రావిడ భాష ఆంధ్రప్రదేశ్ అధికారిక భాష చట్టం ద్వారా 1966వ సంవత్సరంలో తెలుగు భాషను రాష్ట్ర అధికారిక భాషగా ప్రభుత్వం ప్రకటించిందని తెలుగు రాష్ట్రాలతో పాటు కేంద్ర పాలిత ప్రాంతమైన యానంలోనూ తెలుగున అధికారిక భాషగా గుర్తించారని అన్నారు. 2008వ సంవత్సరంలో కన్నడ తో పాటు తెలుగును ప్రాచీన భాషగాను గుర్తించారని హిందీ బెంగాలీ భాషల తర్వాత దేశంలో అత్యధికులు మాట్లాడుకునే భాష తెలుగు కావడం విశేషమని అన్నారు. తెలుగు భాషకు పిడుగు రామ్మూర్తి చేసిన సేవలను గౌరవించడానికి ఆయన జయంతి నాడు తెలుగు భాష దినోత్సవాన్ని జరుపుకుంటామని ఆయన జయంతిని తెలుగు మాతృభాషా దినోత్సవం జరుపుకోవడం గర్వించదగ్గ విషయమని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణులకు అండగా కూటమి ప్రభుత్వం


మాట్లాడుతున్న పాలకవీటి విజయకుమార్

**కర్నూల్ రూరల్ మేజర్ న్యూస్:** పాలకవీటి విజయకుమార్,తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి,జాతీయ నాయి బ్రాహ్మణ సవితా సమాజం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాయి బ్రాహ్మణుల కనీస వేతనం రూ.25వేలు పెంచినందుకు ప్రభుత్వానికి పాలకవీటి విజయకుమార్ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మరియు జాతీయ నాయి బ్రాహ్మణ సవితా సమాజం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గురువారం ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలియజేశారు.కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకునే వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఒక్కరే అన్నారు.దేవాలయాలలో పనిచేసే నాయి బ్రాహ్మణులకు రూ.25వేలు కనీస వేతనంగా ప్రకటించడం దేవాలయాల పాలక మండలాలలో నాయి బ్రాహ్మణులకు స్థానం కల్పించినందుకు కృతజ్ఞత తెలియజేశారు.బీసీ డిక్లరేషన్ ను బీసీలకు రక్షణ చట్టంను త్వరగా అమలుపరిచే విధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. క్షవ్రశాలలో 200యూనిట్లు వరకు ఉచిత విద్యుత్,స్థానిక ఎన్నికలలో నాయి బ్రాహ్మణులకు పోటీపడే శక్తి లేనందున వారికి కో ఆప్షన్ మెంబర్ గా నియమించే ప్రక్రియను పూర్తి చేస్తారని,బీసీలకు 50 సంవత్సరాలకే పింఛన్ సౌకర్యం కల్పిస్తారని ఆశిస్తున్నట్లు చెప్పారు.ఈ సమావేశంలో ఆయనతో పాటుగా రఘు, రాఘవేంద్ర,శివ,ఉదయ ప్రతాప్,నరేంద్ర, గిడ్డయ్య,తదితరులు పాల్గొన్నారు.

### అవినీతిని నిర్మూలనకు ప్రభుత్వాలు ఎన్నో చట్టాలు చేసిన
# సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో మార్పు శూన్యం

**ప్రతి డాక్యుమెంటుకు సి.ఎస్ చేయడానికి రూ.200 డిమాండ్**

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని నిర్మూలించడానికి ప్రభుత్వాలు ఎన్నో చట్ట సవరణలు చేస్తున్న అవినీతిని నిరోదించలేక పోతున్నాయి.కొన్ని కార్యాలయాల్లో అవినీతి తగ్గినట్లు కనిపించిన,సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలలో మాత్రం మార్పులు రావడం లేదు.ప్రతి పనికి లంచం లేనిదే పనులు చేయడంలేదు.ఈ నేపథ్యంలోనే కర్నూలు సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో మాత్రం అవినీతికి అడ్డుకట్ట లేకపోతోంది అని లబ్ధిదారులు బహిరంగంగ ఆరోపిస్తున్న పరిస్థితి నెలకొంది.రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రాఘవేంద్ర అనే సీనియర్ అసిస్టెంట్ ప్రతి డాక్యుమెంటుకు సి.ఎస్.నంబర్ చేయడానికి రూ.200 డిమాండ్ చేస్తున్నాడని...ఇవ్వని పక్షంలో ప్రజలకు,దస్తావేజు లేఖర్లకు చుక్కలు చూపిస్తున్నాడని ఆవేదన చెందుతున్నారు.అదేవిదంగా కల్లూరు సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఈ.సిలను సిటిజన్ ప్రకారం ఇవ్వకుండా డిలే ప్రాసెస్ క్రింద చేస్తూ,అత్యవసరం ఉన్నా వారికి అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు చెపుతున్నారు.ఈ నెల 23వ తేదీ నుండి పెండింగ్ లోనే ఉన్నాయి.ఈ కార్యాలయంలో అనిత జూనియర్




అసిస్టెంట్ ఒక చిన్న కౌంటర్ ఏర్పాటు చేసుకొని వసూలు చేస్తున్నందున లబ్ధిదారుల ఇబ్బందులు వర్ణనాతీతం అని వాపోతున్నారు.ఈ అధికారిపై గతంలో పలు ఆరోపణలు ఉన్నను చలించని దుస్థితి ఉందని ఆరోపిస్తున్నారు.గతంలో జిల్లా అధికారి ఈ అధికారికి మెమో ఇచ్చిన ఫలితం లేదని పేర్కొంటున్నారు.కావున రిజిస్ట్రేషన్ కార్యాలయాలపై అవినీతి నిరోధక శాఖ అధికారులు ప్రత్యేక నిఘా పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని,ఈ కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతిని నిరోధించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

# పచ్చిమిర్చి రైతుకు కన్నీటి న(క)ష్టాలు

**మిడుతూరు మేజర్ న్యూస్ :** మిడుతూరు మండల పరిధిలోని నాగలుటిగ్రామంలో కురువ వెంకటకృష్ణ మూడు ఎకరాలలో పచ్చిమిర్చి పంటను సాగు చేశాడు దాదాపుగా పెట్టుబడి మూడు లక్షల రూపాయలు నష్టం వచ్చిందని రైతు వాపోయాడు.ఈ ఏడాది పచ్చిమిర్చి రైతుకు కన్నీరే మిగిలింది. దిగుబడి బాగా వచ్చి ,గిట్టుబాటు ధర లేకపోవడంతో కర్షకులకు నీ రాశే మిగిలింది.తోలుత వర్షాభావ పరిస్థితిలతో రేటు ఆశాజనకంగా ఉండడంతో మిర్చిని అధికంగాసాగు చేశారు .రేటు ఏకంగా (మనుము) దాదాపుగా 12 కేజీలు 70 నుంచి 80


రోటవేటర్‌తో పంటను పాడుచేస్తున్న వెంకటకృష్ణ

రూపాయలు ఉండడంతో రైతన్నకు కూలీలు కూడా గిట్టుబాటు కాకపోవడంతో పచ్చిమిరపకాయ పంటను కొయ్యడానికి సైతం ఆసక్తి చూపడం లేదని రైతు కురువ వెంకట కృష్ణ రోటవేటర్ తో పంటను నాశనం చేశాడు. దాదాపుగా మండలంలో 112 ఎకరాలు సాగు చేసినట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు. పచ్చిమిర్చి రైతులను ప్రభుత్వం ఆదుకొని వారికి నష్టపరిహారం వచ్చేలా చూడాలని దీనిపై వ్యవసాయ అధికారులు నివేదిక ప్రభుత్వానికిపంపించి రైతులను ఆదుకోవాలని కోరారు.

# ప్రభుత్వాసుపత్రి ప్రధాన దారి తెరవాలి



**కర్నూలు, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాల ప్రధాన దారిని తెరవాలని నగరపాలక కార్యాలయ మేనేజర్ ఎన్.చిన్నరాముడుని వ్యాపారస్తుల సంక్షేమ సంఘం నాయకులు కోరారు. గురువారం నగరపాలక కార్యాలయంలో మేనేజర్‌ను కలిసిన సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా టిజివికాంప్లెక్స్‌లో వ్యాపారాలు చేసుకుంటూ తాము జీవనోపాధి పొందుతున్నామని, అయితే ఆసుపత్రి బయట అనధికారంగా కొందరు దళారులు బండ్లను అద్దెకు ఇచ్చుకుంటున్నారని ఫిర్యాదు చేశారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వాసుపత్రి ప్రధాన దారిని తెరిచి, అనధికార వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో బి.రాజేశ్వరావు, నరసింహ, రాఘవేంద్ర, సుదర్శన్ పాల్గొన్నారు.

# క్రీడల్లో ఉన్నత స్థానంలో రాణించాలి

**గడివేముల,మేజర్ న్యూస్:** క్రీడల్లో ఉన్నత స్థానంలో రాణించాలని గురువారం నాడు జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జెఎస్డబ్ల్యు ప్లాంట్ హెడ్ నవనీత్ చౌహాన్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎంఈఓ విమల వసుంధర దేవి మాట్లాడుతూ హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ పుట్టిన రోజునే జాతీయ క్రీడ దినోత్సవంగా ప్రకటించి వారిని గౌరవించుకోవడం జరిగిందన్నారు. క్రీడాకారులలో క్రీడ స్ఫూర్తిని నింపడానికి గాను వారి పేరును జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి నిత్య విద్యార్థిగా ఉంటూ క్రీడలతో పాటు చదువులో రాణించాలన్నారు. మేజర్ ధ్యాన్ చంద్ ఒలంపిక్స్‌లో సాధించిన విజయాలను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్క క్రీడాకారుడు పతకాలు సాధించాలన్నారు. అలాగే క్రీడల్లో ఇతర దేశాలతో పోటీపడి పతకాల సాధనలో భారతదేశం ముందు ఉండే విధంగా క్రీడాకారులు కృషి చేయాలన్నారు. అనంతరం ఐదు పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు స్పోర్ట్స్ మెటీరియల్ అందజేశారు. సిఎస్ ఆర్‌హెడ్‌రవికుమార్. విజయలక్ష్మి. భాస్కర్. ప్రధానోపాధ్యాయులు విక్టర్ ఇమ్మానుయేల్. పిఈటి భుజంగరా వు. ఎంపీపీ స్కూల్ హెడ్మాస్టర్ రవికుమార్. బిలకల గూడూరు ఎంపీపీఉర్దూ స్కూల్‌హెచ్ఎంషేక్ ముబీనా. ఎంపీపీ బిలకల గూడూరు హెచ్ఎం బాల కృష్ణ. విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.



# కేశవరెడ్డిలో ఘనంగా తెలుగుభాషా దినోత్సవ వేడుకలు


ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణలు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** నగరంలోని అన్ని కేశవరెడ్డి పాఠశాలల్లో గిడుగు వెంకటరామమూర్తి జయంతి సందర్భంగా తెలుగుభాష దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేశవరెడ్డి విద్యాసంస్థల వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్.కేశవరెడ్డి తెలుగుతల్లికి, గిడుగు రామమూర్తిలకు పూలమాలలర్పించి వందనాలు సమర్పించారు ఈ సందర్భంగా ఎన్.కేశవరెడ్డి మాట్లాడుతూ తల్లి నుంచి నేర్చుకునే మొదటి భాషనే మాతృభాష అంటారన్నారు. అలాంటి మాతృభాషయైన మన తెలుగుభాషను నన్నయ, తిక్కన, ఎర్రన, శ్రీనాథుడు, శ్రీకృష్ణదేవరాయులు, అలాగే నేటి ఆధునిక కవుల వరకు ఎందరో తెలుగు సాహిత్యాన్ని పరిపుష్టం చేసి ప్రపంచ నలుదిశల కీర్తి ప్రతిష్టలు తెచ్చిపెట్టారన్నారు. తమ పాఠశాలల్లో తెలుగు వారోత్సవాలు నిర్వహించి విద్యార్థులకు తెలుగుభాష పట్ల మక్కువను కలిగిస్తున్నామన్నారు. చిన్నారులు వేసిన తెలుగు తల్లి, గిడుగు వెంటకరామమూర్తి, శ్రీకృష్ణదేవరాయలు, రుద్రమదేవి, అష్టదిగ్గజ కవుల వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, యాజమాన్య సిబ్బంది పాల్గొన్నారు.

**ఉర్దూ పాఠశాలలో:** నగరంలోని ప్రభుత్వ ఉర్దూ పాఠశాలలో తెలుగు భాష దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ధ్యాన్‌చంద్, గిడుగు రామమూర్తి చిత్రపటాలకు పూలమాలలేసి నివాళులర్పించారు. తెలుగు ఉపాధ్యాయులు సూర్యప్రకాష్‌రెడ్డి, ఆవుల చక్రపాణియాదవ్ తెలుగుభాష ఔనత్యాన్ని తెలిపారు. హెచ్ఎం పుష్పరాజ్, పీడీ విజయకుమార్ మాట్లాడుతూ ధ్యాన్‌చంద్ హాకీ క్రీడలో దేశానికి ఎన్నో పతకాలు సాధించారని కొని యాడారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ వేడుకల్లో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన అవసరం

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:**

మహిళలు తమకు రక్షణ కల్పించే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని చీఫ్ డిఫెన్స్ లీగల్ ఎయిడ్ అడ్వైజర్ మనోహర్, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శారద, మహిళా పీఎస్ ఇన్‌స్పెక్టర్ గౌస్ అన్నారు. గురువారం నగరంలోని హజీరా డిగ్రీ కళాశాలలో బాలికల వేధింపులు, మాదకద్రవ్యాల నియంత్రణ, సైబర్‌క్రైమ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు, బాలికలు వేధింపులు, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల జాగ్రత్త వహించాలన్నారు. ఆండ్రాయిల్ సెల్‌లు వినియోగించే సమయంలో తెలియని లింక్‌లను ఓపెన్ చేయవద్దన్నారు. అనంతరం అత్యవసర సమయాల్లో ఉపయోగపడే అధికారుల నెంబర్లను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సమియుద్దీన్, కళాశాల స్పెషలాఫీసర్ బిబినవాజ్ పాల్గొన్నారు.

# ఆళ్లగడ్డలో ఘనంగా తెలుగు భాష దినోత్సవ వేడుకలు


తెలుగు అధ్యాపకురాలను సన్మానిస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలో గురువారం తెలుగు భాష దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా పలు కార్యక్రమాలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం, మండల శాఖ, అలాగే నియోజకవర్గ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం అమీర్ భాష, కోట కందుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు శకుంతలమ్మ ఆధ్వర్యంలో,ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ శివరామయ్య ఆధ్వర్యంలో తెలుగుభాష దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మాతృభాష లేనిదే చరిత్ర మనుగడ లేదని మన తెలుగు భాషను మరిచిపోతే మన మాతృమూర్తిని మర్చిపోవడమే అని అన్నారు. ఈ సందర్భంగా తెలుగు మాత విగ్రహానికి పూలమాల వేశారు. తెలుగు ఉపాధ్యాయులను సన్మానించారు.

# నేత్రదానం చేయండి.. నేత్రజ్యోతి నివ్వండి..



**పాములపాడు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆగస్టు 25వ తేదీ నుండి సెప్టెంబర్ 8వ తేదీ వరకు నిర్వహించు జాతీయ నేత్రదాన పక్షోత్సవాలలో భాగంగా నేత్రదానం ప్రాముఖ్యత, దృష్టి లోపాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల పై కంటి వైద్య అధికారి షేక్ షావాలి వివరించారు.కంటిపాప పై అద్దంలా ఉండే కార్నియ్ గాయం వల్ల, పోషకాహారలోపం,అంటువ్యాధులు సంబవించినప్పుడు, వంశపారంపర్యం వల్ల,ఆపరేషన్ తర్వాత ఇన్ఫెక్షన్ వల్ల కార్నియ్ పాడైనప్పుడు దృష్టిలోపాలు వస్తాయని సూచించారు.అనంతరం విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు.ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం వైద్యధికారి చిరంజీవి మాట్లాడుతూ సాధారణ లేదా దురదృష్టవశాత్తు వ్యక్తి మరణించిన ఆరు గంటల లోపు కంటి బ్యాంకు వారికీ తెలియజేయడంతో సకాలం లో వైద్యధికారి దాన కర్త ఇంటికి వచ్చి స్టైరైల్ పద్ధతి ద్వారా కళ్ళను బయటకు తీస్తారాని, ముఖం పై ఎలాంటి మచ్చ పడటం, వికృతంగా మారడం ఉండదని తెలిపారు. నేత్రదానం వల్ల ఇద్దరు దృష్టిహినులకు నేత్రజ్యోతిని కల్పించిన వారు అవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గోపాల్, టీబీ సుపర్వైజర్ చెరుకు రవికుమార్, ఉపాధ్యాయులు, వైద్యసిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెద్దొడ్డిలో కబడ్డీ పోటీలు

**క్రిష్ణగిరి,మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని పెద్దొడ్డి గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి పండుగ సందర్భంగా ఈ నెల 30 తేది నుండి 31 తేదివరకు కబ్బడీ పోటీలు నిర్వహిస్తున్నామని ఆ గ్రామస్తులు పేర్కొన్నారు.కబ్బడీ పోటీల్లో గెలుపొందిన ప్రధమ విజేత జట్టుకు పెద్దొడ్డి గ్రామ యుత్ ఆధ్వర్యంలో రూ.10వేల నగదు బహుమతిని అందజేస్తామని వారు తెలిపారు.ద్వితీయ బహుమతిని ఆ గ్రామ వైస్ సర్పంచ్ తాడూరు రామాంజనేయులు రూ.7వేలను అందజేస్తారన్నారు.అలాగే మూడవ ,నాలగవ బహుమతులను గ్రామస్తుల ఆధ్వర్యంలో అందజేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

# ముగిసిన క్రీడా దినోత్సవ వేడుకలు


గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేస్తున్న కర్నూలు ఎంపీ

**కర్నూలు స్పోర్ట్స్ మేజర్ న్యూస్ :** జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న అంతర్ పాఠశాలల క్రీడా పోటీలు గురువారంతో ముగిశాయి. ఈ సందర్భంగా గురువారం కర్నూలు నగరంలోని అవుట్డోర్ స్టేడియం నందు బాస్కెట్బాల్ ఆవరణలో వివిధ క్రీడాంశాలలో గెలుపొందిన క్రీడాకారులకు కర్నూలు పార్లమెంట్ సభ్యులు నాగరాజు,జిల్లా యువజన శాఖ సీఈఓ రమణ, న్యాయవాది శ్రీధర్ రెడ్డి,హాకీ సంఘం జిల్లా కార్యదర్శి సుధీర్‌లు హాజరై గెలుపుకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు కొంత సమయం క్రీడా సాధనకు కేటాయిస్తే మేటి క్రీడాకారులుగా రాణించవచ్చన్నారు.క్రీడా స్ఫూర్తితో గెలిచిన ఓడిన పోటీల్లో ప్రతినిత్యం వహిస్తూనే ఉండాలని సూచించారు.

# ప్రతి రైతు ఈ- క్రాప్ నమోదు తప్పనిసరి

### మండల వ్యసాయాధికారి జి.మల్లేష్

**సి.బెలగల్ మేజర్ న్యూస్ :** మండలంలోని కొత్తకోట, ఈర్లదిన్నె ముడుమాల గ్రామాల రైతు సేవా కేంద్రాలను మండల వ్యవసాయాధికారి సందర్శించారు.అనంతరం క్షేత్రస్థాయిలో పత్తి ,కంది, వరి పంటను మండల వ్యవసాయాధికారి పరిశీలించిన అనంతరం రైతులతో మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు ఈ పంట తప్పనిసరి నమోదు చేసుకోవాలని లేకపోతే ప్రభుత్వం నుండి వచ్చే పంట నష్టం, పంట ఇన్స్యూరెన్స్ బీమా పథకాల వంటి వాటికి అర్హులు కారు అని రైతులకు తెలియజేశారు.ఈకార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది వీహెచ్ ఏ షరీఫ్,నాగన్న ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, రైతు సోదరులు పాల్గొన్నారు.

సూర్య



# సాహిత్య సౌరభాల భాష తెలుగు..



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** సాహిత్య సౌరభాలతో విరాజిల్లే తెలుగు పసిడి వెన్నెల భాష అని మాతృభాష పరిరక్షణ సమితి గౌరవ సలహాదారులు, విశ్రాంత శాస్త్రవేత్త కాదర్‌బాద్ రవీంద్రనాథ్ పేర్కొన్నారు. మాతృభాషా పరిరక్షణ సమితి కార్యాలయంలో తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా గురువారం "మాతృభాషకు వందనం"అనేఅంశంపైచర్చా కార్యక్రమం నిర్వహించారు. డా. రవీంద్రనాథ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో చిన్నయ్య సూరి సాహితీ సమితి అధ్యక్షులు డా.రమణమూర్తి సాహితీ స్రవంతి అధ్యక్షులు శ్రీనివాస మూర్తి తెలుగు పండిట్ అన్నెం శ్రీనివాస రెడ్డి, సాహితీవేత్తలు శేషఫణి, కవి నీలకంఠమాచారి, మహబూబ్ బాషా, ప్రసాద్, నంది రైతు సమాఖ్య నాయకులు కైలాసనాథరెడ్డి మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొని ప్రపంచవ్యాప్తంగా అఖండఖ్యాతి పొందిన తెలుగు భాష మాధుర్యాన్ని నేటితరం విద్యార్థులు గుర్తించాలని కోరారు.ఈ సందర్భంగా సాహిత్య కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తున్న శ్రీనివాసమూర్తిని ఘనంగా సత్కరించారు. డా. రమణమూర్తి మాట్లాడుతూ ప్రజల భాషకు పట్టం కట్టి వ్యవహారిక భాష ఉద్యమానికి నాయకత్వం వహించిన గిడుగు రామ్మూర్తి పంతులు జన్మదినం తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకోవడం తెలుగువారికి గర్వకారణం అన్నారు.. చర్చా కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ సామెతలు చమత్కారాలతో తెలుగు భాష విరాజిల్లుతుందని పద్య ప్రక్రియ తెలుగు భాషకు ప్రత్యేకమన్నారు.తెలుగు భాష వైభవానికి తెలుగు వారందరూ కృషి చేయాలన్నారు.అన్నెం శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఉద్యమ స్ఫూర్తితో తెలుగు భాష వైభవానికి తెలుగువారు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

# ఖోఖో పోటీల్లో ప్రథమ స్థానం



ఆహిల్ రజా ఇబ్రహీం

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్ :** ఆదోని పట్టణంలో భాష్యం రెండో బ్రాంచ్ హైస్కూల్ లో చదువుతున్న విద్యార్థికి ఇటీవల జరిగిన ఖోఖో పోటీల్లో ప్రథమ స్థానం లభించిందని పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. గురువారం జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా పాఠశాల సిబ్బంది బహుమతులను అందజేశారు. ఆదోని పట్టణంలోని మైతర్ మస్జిద్ వద్ద నివాసం ఉంటున్న రిటైర్డ్ సబ్ ట్రేజరి ఆఫీసర్ హెచ్ అబ్దుల్ రావుఫ్ మనవడు హచ్ ఆహిల్ రజా ఇబ్రహీం కోకో పోటీలో ప్రథమ స్థానం దక్కించుకున్నాడు.ఈసందర్భంగా స్కూల్ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు నియాజ్ అహ్మద్, నాదిర తపస్సుమ్, నానమ్మ నూరినిసా, బంధువులు అభినందనలు తెలిపారు.

# ఘనంగా తెలుగు భాష దినోత్సవం..




**డోన్ రూరల్ మేజర్ న్యూస్ :** పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్కూల్‌లో తెలుగు భాష దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు.తెలుగు తల్లి తో పాటు మహనీయుల వేషధారణలతో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల యాజమాన్యం మహేశ్వర రెడ్డి,రమేష్ లు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు వ్యవహారిక కోసం పోరాడిన గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా తెలుగు భాష దినోత్సవాన్ని జరుపుకుంటామని తెలిపారు.ఎన్ని బాషాలున్న మాతృ భాష తెలుగును ఎన్నటికీ మరవకూడదన్నారు.అదేవిదంగా తెలుగు బాషా ఔన్నత్యాన్ని గురించి విద్యార్థులకు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిరణ్మయి,లోకేష్ పాల్గొన్నారు.

# టీడీపీలో చేరిన బసరకోడు వీరేంద్ర

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షతులై వైసీపీ పార్టీ నుంచి టీడీపీలోకి చేరికలు కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర రెడ్డి అన్నారు. ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన వైసీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి బసరకోడు ఉప్పర వీరేంద్రతో పాటు ఆయన అనుచరులు దాదాపు 500 మంది ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర రెడ్డి సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీ కండువా వేసి ఎమ్మెల్యే సాధారణంగా ఆహ్వానించారు. ముందుగా వాల్మీకి విగ్రహం నుంచి సోమప్ప సర్కిల్ మీదుగా భారీ ర్యాలీతో ఎమ్మెల్యే ఇంటి వద్దకు చేరుకున్నారు. ఈ మేరకు వీరేంద్ర ఎమ్మెల్యేకు భారీ గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ నా తండ్రి బీవీ మోహన్ రెడ్డి దగ్గర బసరకోడు అడివన్న ఉండేవాడని గుర్తు చేశారు. పార్టీలో చేరిన వారు సైనికుల్లా ముందుకు వెళ్లి కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు చేరే విధంగా ముందుకు వెళ్లాలని సూచించారు. త్వరలోనే పట్టణానికి 24 గంటల పాటు తాగునీరు అందించే కార్యక్రమాన్ని చర్యలు చేపడుతున్నట్లు బీవీ తెలిపారు. అనంతరం పార్టీల చేరిన వీరేంద్ర మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై తాను వైసీపీ పార్టీకి రాజీనామా చేసి టిడిపి పార్టీలోకి చేరినట్లు వీరేంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే బీవీ సమక్షంలో టీడీపీలో చేరుతున్న వీరేంద్ర

# ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయండి

**వైసిపి నాయకుల మీద అవాకులు చవాకులు మాట్లాడడం కాదు.. ఆళ్లగడ్డలో వసూల్లు గురించి చిన్న పిల్లవాడిని అడిగిన చెబుతారు.. మాజీ ఎమ్మెల్యే గంగుల నాని**



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గంగుల నాని

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ రెండురోజులుగా వైసిపి పై అవాకులు చవాకులు మాట్లాడుతున్నారని ముందుగా మా మీద ఏడవటం కాదని ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేసిచూపాలని,ఆళ్లగడ్డలో వసూల్లు గురించి చిన్నపిల్లవాడిని అడిగిన చెబుతారని మాజీ ఎమ్మెల్యే గంగుల నాని విమర్శించారు. గురువారంఆయన తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆళ్లగడ్డ ప్రభుత్వ హాస్పిటల్ నేనే అభివృద్ధి చేశానని ఎమ్మెల్యే అఖిలప్రియ అంటున్నారని గతంలో తాను మంత్రిగా ఉన్నప్పుడు ఎందుకు కట్టలేదో తెలుసుకోవాలన్నారు. సబ్ రిజిస్టర్ కార్యాలయము ఉండడంతో 2021లో ప్రత్యేక నిధులు తెప్పించి ఆళ్లగడ్డ సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలోకి మార్చడం జరిగిందన్నారు. మూడు కోట్ల నిధులతో హాస్పిటల్ ను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. 2024 జనవరిలో ఆరు కోట్ల నిధులను మేము మంజూరు చేయించామన్నారు. ఎన్నికల కోడ్ రావడంతోపనులుప్రారంభించలేదనివిషయం తెలుసుకోవాలన్నారు. చిన్నచిన్న రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకునే వ్యాపారులకు సంబంధించిన స్థలాలపై ఆళ్లగడ్డ మున్సిపాలిటీ వారు అనుమతులు లేవని ప్రకటనలు ఇచ్చారని ఎమ్మెల్యే కు సంబంధించిన సర్వే నెంబర్లలో అనుమతులు లేవన్న విషయం మున్సిపాలిటీ వారికి తెలియదా అని ఆయన ప్రశ్నించారు. ప్రజలకు ఒక న్యాయమా ఎమ్మెల్యేకు ఒక న్యాయమా అని ఆయన ప్రశ్నించారు. ఆళ్లగడ్డ ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధి జరిగింది 2004లో మా పెదనాన్న గంగుల ప్రతాపరెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే అని అన్నారు. వైసిపి హయాంలో ఏమి పనులు చేయలేదంటున్న మీరు మేము వేసిన అహోబిలం రహదారిపై అహోబిలానికి వెళ్లలేదా అని ప్రశ్నించారు. అహోబిలంలో ఆనాడు వాహనాలకు ఎక్కువ గేట్లు వసూలు చేస్తున్నారని ఆరోపించిన మీరు ఇప్పుడు ఎంత వసూలు చేస్తున్నారో బోర్డు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. మీరు చెప్పేది ఒకటి చేసేది ఒకటి అని ఆయన ఎద్దేవా చేశారు. ఆర్డిఓ తో కాదు సిబిఐతో, ప్రజలతో మీరు చేసే అక్రమాలపై విచారణ చేయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆళ్లగడ్డలో ప్రస్తుత పరిస్థితి గురించి ప్రజలను అడిగిన చెబుతారన్నారు. నిరుద్యోగ యువతకు సంవత్సరానికి ఐదువేల ఉద్యోగాలు ఇప్పిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చావని ఇప్పటి పది ఉద్యోగాలైన ఇప్పించావా అని ప్రశ్నించారు. మా మీద అవాకులు చవాకులు మాని ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయండి అని గంగుల నాని సూచించారు.

# శ్రీ సత్య సాయి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ఘనంగా తెలుగు భాషా దినోత్సవ సంబరాలు



**వెల్దుర్తి రూరల్,మేజర్‌న్యూస్ :**మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని శ్రీ సత్య సాయి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు గిడుగు వెంకట రామమూర్తి 161వ జయంతి సందర్భంగా మరియు తెలుగు భాషా దినోత్సవాన్ని శ్రీ సత్య సాయి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ ఉపాధ్యాయులు వైభవంగా జరుపుకున్నారు. గిడుగు వెంకట రామమూర్తి పంతులు చిత్ర పటానికి పూలమాలతో అలంకరించి ఘననివాళులర్పించారు. అనంతరము కరెస్పాండెంట్ జివి. రమణ తెలుగు భాషను గురించి వివరిస్తూ అమ్మ భాష తెలుగు, అమృత భాష తెలుగు, తేనెకంటే తీయనైన మధురమైన భాష తెలుగు, దేశభాషలందు తెలుగు లెస్స అని అద్భుతంగా తెలుగు భాషను గురించి వర్ణించారు. హెడ్ మాస్టర్ గఫూర్ ఉపన్యసిస్తూ గిడుగు రామమూర్తి, నాలుగు దశాబ్దాలకు పైగా వ్యవహారిక భాషోద్యమము కోసము గ్రాంధిక వాదులతో అలుపెరుగని పోరాటం చేశారు. నోటి మాటకు చేతిరాతకు సంధానం కుదిరినప్పుడే భాష పోషకంగా ఉంటుందని భావించారు. ఆంధ్ర దేశంలో గిడుగు రామమూర్తి వ్యవహారిక భాషా ఉద్యమానికి మూల పురుషుడు, బహుభాషా శాస్త్రవేత్త, చరిత్రకారుడు, సంఘసంస్కర్త, హేతువాది, శిష్ట జన వ్యవహారిక భాషను గ్రంథ రచనకు స్వీకరింప చేయడానికి చిత్తశుద్ధితో కృషిచేసిన అచ్చ తెలుగు చిచ్చరపిడుగు గిడుగు.అనిఉద్భోదించారు.తెలుగు ఉపాధ్యాయిని రేష్మ మాట్లాడుతూ చక్కనైన అందమైన భాష తెలుగు అని చక్కని పాటతో అలరించారు. తెలుగు భాష ఉపాధ్యాయుడు మీసాల రఘు ఉపన్యసిస్తూ తెలుగు భాషను ఇటాలియన్‌ఈస్ట్‌గా పిలుస్తారని, చక్కనైన తెలుగు పద్యాలను, పాటలను, కవితలను, వినిపిస్తూ పిల్లలను ఉర్రూతలూగించారు. తెలుగు భాష గొప్పతనం అమోఘం అన్నారు. అనంతరము తెలుగు భాష గురించి విద్యార్థినీ విద్యార్థులు ప్రసంగించారు. ఆటపాటలతో నృత్య కళా ప్రదర్శనలు గావించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ తిప్పారెడ్డి, ఏవో ప్రభాకర్ రాజు, ఉపాధ్యాయులు నూర్ భాషా, సుబ్బన్న, మద్దిలేటి, సాయి, ఉపాధ్యాయునులు షాహిదా, రేవతి, నఫీజ, రాజ్యలక్ష్మి, లక్ష్మి, జయలక్ష్మి, శివలక్ష్మి, షాహిన్, రేష్మ, ఫర్హా, ఏ.సుజాత, విసుజాత, ఐ సుజాత. భార్గవి, సునీత మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు.

# ఘనంగా తెలుగు భాషా దినోత్సవం




**గోనెగండ్ల, మేజర్ న్యూస్:** తెలుగు బాషాకు గిడుగు రామ్మూర్తి చేసిన సేవలు చిరకాలంగా గుర్తుంటాయిని తెలుగు వాడుక బాషా ఉద్యమకారుడని సీఐ గంగాధర్, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ షహానా పర్వీన్, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ గౌస్ అన్నారు. గురువారం మండల పరిధిలోని గాజులదిన్నె ప్రాజెక్టు సమీపంలో ఉన్న మోడల్ స్కూల్ నందు గిడుగు రామ్మూర్తి 161వ జయంతి సందర్భగా ఆయన చిత్రపటానికి పూల వేసి నివాళి అర్పించారు. ఆయన జయంతి ని తెలుగుబాషా దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించిందని వారుఅన్నారు. అందుకు గాను ఆయన దినోత్సవంను ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుబాషా ఉద్యమ పితామహుడు గిడుగు రామమూర్తి అని గ్రాంధికం కు దగ్గరగా ఉన్న తెలుగు బాషాను వ్యవహారిక భాషాగా మర్చిన ఘనత గిడుగుదేనని అన్నారు.ఈయన బహుబాషావేత్త, సంఘ సంస్కర్త, పత్రికా సంపాధకుడని ఆయన తెలిపారు.ఈయన తెలుగు బాషాకు చేసిన సేవలను గుర్తు చేశారు. అలాగే హాకీ క్రీడాకారుడు ధ్యాన్చంద్ జయంతి వేడుకలు కూడా జరిపారు. ఆయన చిత్రపటానికి పూల మాలవేసి నివాళి అర్పించారు. అనంతరం పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ నల్లమల పద్మావతి, దోమవిమల, గానుగ భాషా, సిబ్బంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ హాస్టల్ సమస్యలను పరిష్కరించేందుకు కృషి

**గోనెగండ్ల, మేజర్ న్యూస్:**

మోడల్ స్కూల్ హాస్టల్ నందు నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తామని సీఐ గంగాధర్, విద్యాకమిటీ చైర్మన్ గౌస్ అన్నారు. గ రువారం మోడల్ స్కూల్ నందు ఉన్న బాలికల హాస్టల్ ను వారు పరిశీలించారు. మౌళిక సమస్యలను గురించి ఆరా తీశారు. అల్లరి మూకలు విద్యార్థినీలను ఇబ్బంది పెడుత ఉన్నారా అని వార్డెన్ అడిగి తెలుసుకున్నారు. తాగునీటి కి ఫిల్టర్ నీటి సౌకర్యం కల్పించాలని వార్డెన్ వారిని కోరారు. అలాగే కోతుల బెడద చాల ఉందని రూములలో కి కోతులు వచ్చి విద్యార్థుల చేతులలోని ఆహార పదార్థలను తీసుకుపోతున్నాయని అందుచేత విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారని వార్డెన్ తెలిపారు. సమస్యను పరిష్కరిస్తామని వారు హామీ ఇచ్చారు. విద్యార్థినీలకు ఏలాంటి సమస్య ఉన్నప్పటికి తమకు ఫోన్ చేస్తే తక్షణం తమ పోలీసు సిబ్బందితో సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గానుగ బాషా, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఈనెల 31న సీఎం చంద్రబాబు రాక

- ఎన్టీఆర్ భరోసా మిషన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటున్న సీఎం
- ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, ఎస్పీ

**పత్తికొండటౌన్, మేజర్‌న్యూస్ :** పత్తికొండ నియోజకవర్గంలో పుచ్చకాయలమడ గ్రామానికి ఈనెల 31న సీఎం చంద్రబాబు పత్తికొండ నియోజకవర్గంలో పర్యటిస్తున్నట్లు ఎమ్మెల్యే కె.ఈ శ్యాంబాబు పేర్కొన్నారు. గురువారం సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటన సందర్భంగా జిల్లా కలెక్టర్ రంజిత్‌బాష, జాయింట్ కలెక్టర్ నవ్య, జిల్లా ఎస్పీ బిందు మాధవ్, ఆర్డీఓ రామలక్ష్మీ, డిఎస్పీ వెంకటరామయ్య, అధికారులు పుచ్చకాయల మడ గ్రామానికి చేరుకొని సీఎం వస్తున్న సందర్భంగా, గ్రామాన్ని సందర్శించి పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తూ, హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే, జిల్లా అధికారులు మాట్లాడుతూ, సీఎం చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ భరోసా పింఛన్ కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా సీనియర్ నాయకులు సాంబశివారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, తగ్గలి నాగేంద్ర, బత్తిన లోక్‌నాథ్, కడవల సుధాకర్, నరసింహ చౌదరి, తహశీల్దార్ వెంకటలక్ష్మి, ఎంపిడిఓ కవితరెడ్డి, అర్బన్ సిఐ జయన్న, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



సీఎం హెలిప్యాడ్‌స్థలాన్ని పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ, కలెక్టర్, ఎమ్మెల్యే



పుచ్చకాయల మడ గ్రామంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే

# పోలీసులు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

### – జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** పోలీసులు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని కర్నూలు జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ అన్నారు. గురువారం నగరంలోని పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లో పోలీసులకు ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ మెడికల్‌క్యాంపు ఎస్పీ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీసు సిబ్బంది సంక్షేమమే ముఖ్యమన్నారు. ప్రధానంగా పోలీసు సిబ్బంది ఆరోగ్యానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆరోగ్య సమస్యలుంటే ప్రాథమిక దవలోనే గుర్తించి వైద్యపరీక్షలు చేయించుకొని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వాకింగ్, జాగింగ్ వంటివి చేయాలన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది ఆరోగ్యంగా ఉంటేనే తమ విధులను చక్కగా నిర్వహిస్తారన్నారు. మెడికల్ క్యాంపులో పోలీసులకు వైద్యపరీక్షలు నిర్వహించి వారికి తగిన సలహాలు, సూచనలు అందజేశారు. అనంతరం మెడికల్ క్యాంపులో పాల్గొన్న డాక్టర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు జె.బాబుప్రసాద్, క్రిష్ణమోహన్, పోలీసు వెల్ఫేర్ యూనిట్ హాస్పిటల్ డాక్టర్ స్రవంతి, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు నాగరాజు, మెడికవర్ హాస్పిటల్ డాక్టర్లు గణేష్‌కుమార్‌రెడ్డి, మురార్జీ, వినోద్‌చారి, సర్వేరెడ్డి, తేజానందన్‌రెడ్డి మహేశ్వరరెడ్డి, లయన్స్ క్లబ్ డాక్టర్లు జయప్రకాష్, రాయపాటి శ్రీనివాస్, రంగనాయకులు, ప్రభాకర్‌రావు, ఆర్‌ఐలు, ఆర్‌ఎస్‌ఐలు పాల్గొన్నారు.



డాక్టర్లను సన్మానిస్తున్న దృశ్యం

# ఘనంగా తెలుగు బాష దినోత్సవం

### – పురాతన కళలతో అలరించిన విద్యార్థులు



**మహానంది, మేజర్‌న్యూస్:** మహానంది మండలంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలలలో తెలుగు బాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ప్రత్యేకించి చిన్నారులను ఆదర్శ పాఠశాలలో పురాతన కళలపై విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నారు. గురువారం తెలుగు బాష దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలుగు తల్లి, తెలుగు వెంకట రామమూర్తి, క్రీడా దినోత్సవం సందర్భంగా హాకీ మాంత్రికుడు ధ్యానచంద్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం తిమ్మాపురం ఆదర్శ పాఠశాలలో పురాతన జానపద కళలు, కోలాట నృత్య ప్రదర్శనలు, పురాతన వస్తు ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం కవులకు, రచయితలకు ఘన సత్కారాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్ లక్ష్మణ్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రదర్శనలను తిలకించేందుకు పలువురు ప్రముఖులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు వచ్చారు. అనంతరం ఎంఈఓ రామసుబ్బయ్య విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు.

# వినియోగదారులకు షాక్





- డెవలప్మెంట్ ఛార్జీల పేరుతో ప్రజలపై భారం
- విద్యుత్‌శాఖపై వినియోగదారుల అసహనం

**బండిఆత్మకూరురూరల్, మేజర్‌న్యూస్ :** విద్యుత్ సంస్థ అడ్వాన్స్ కన్జప్షన్ డిపాజిట్ పేరిట విద్యుత్ వినియోగదారులపై చార్జీల భారం మోపి నడ్డి విరుస్తుంది. విద్యుత్ సంస్థల నుండి కొత్తరకపు చార్జీలు వసూలు చేస్తూ వినియోగదారులపై తీవ్రభారాన్ని మోపుతుంది. గృహ విద్యుత్ వినియోగదారుడు విద్యుత్ మీటరు కేటాయింపు సమయంలో తీసుకున్న లోడ్ కు ప్రస్తుతం ఉపయోగిస్తున్న లోడ్ లోడ్ కు వ్యత్యాసం చూపెట్టి అదనపు లోడ్ చార్జీల పేరుతో వినియోగదారుల నుండి చార్జీలు వసూలు చేస్తున్నారు. ఒక కిలో వాట్ విద్యుత్ వినియోగం పెరిగితే రూ.1868 లు చొప్పున డెవలప్మెంట్ చార్జీలు పేరుతో విద్యుత్ అధికారులు వసూలు చేయడం మొదలెట్టారు. పలు రకాల కేటగిరీలపై మాత్రమే విధించే అదనపు లోడ్ చార్జీలను ప్రస్తుతం తక్కువ విద్యుత్ వినయోగించే గృహ వినియోగదారులపై కూడా విధిం చడం పట్ల వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సర్ చార్జీలు, ట్రూఅప్ చార్జీల పేరుతో వినియోగదారుల పై భారాన్ని మోపారు. మరి ఇప్పుడు అదనపు లోడు పేరుతో వినియోగదారుల ముక్కు పిండి చార్జీలు వసూలు చేస్తున్నారు. తమ గృహ అవసరాల కోసం వినియోగించి నంత విద్యుత్‌కి బిల్లులు చెల్లిస్తున్నామని మళ్లీ ఇలాంటి లోడ్ అప్ గ్రేడేషన్ పేరుతో చార్జీలు వసూలు చేయడం దారుణమని వినియోగదారులు ప్రశ్నిస్తున్నారు. ప్రతి నెల విద్యుత్ సంస్థ నుండి అదనపు లోడ్ వినియోగించే వినియోగదారుల సమాచారం మండల విద్యుత్ కార్యాలయానికి అందుతుందని అందుకు అను గుణంగా చార్జర్ వసూలు చేస్తున్నట్లు బండి ఆత్మకూరు విద్యుత్ శాఖ ఏఈ కంబగిరి తెలిపారు. బండిఆత్మకురు మండల వ్యాప్తం గా ప్రతి గ్రామానికి ప్రతి నెల 3 నుండి 5 మంది విద్యుత్ వినియోగదారుల నుండి అడిషనల్ లోడ్ చార్జెస్ పేరుతో వసూలు చేసేలా విద్యుత్ అధికారులు లక్ష్యాన్ని పెట్టుకున్నారు. తమ సిబ్బందికి వసూలు చేసే విధంగా సూచనలు ఇస్తున్నారు. ఇలా అదనపు చార్జీలు వసూలు చేయడం పట్ల విద్యుత్ శాఖపై మండల వ్యాప్తంగా వినియోగదారుల నుండి వ్యతిరేకత ఏర్పడుతుంది.



క్రీడాకారులను అభినందిస్తున్న టీజీ వెంకటేష్

# క్రీడాకారులను సన్మానించిన మాజీ ఎంపీ టీజీ వెంకటేష్

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** హ్యాండ్‌బాల్ కర్నూలు డిస్ట్రిక్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని కర్నూలు జిల్లా నుంచి రాజస్థాన్‌లో జరిగిన 46వ జాతీయ స్థాయి జూనియర్ బాలుర హ్యాండ్ బాల్ పోటీల్లో మూడోస్థానం సాధించిన కర్నూలు జిల్లా క్రీడాకారులు జగదీస్, రియాజ్, అభితోపాటు స్కూల్ గేమ్స్ అండర్-19 విభాగంలో జాతీయ స్థాయి పోటీఓల్ల పాల్గొన్న క్రీడాకారులు సాగర్, భవనేష్‌లను గురువారం రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ తన నివాసంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ క్రీడాకారుల సంక్షేమానికి నిర్విరామంగా కృషి చేస్తామన్నారు. ప్రతిభ గల క్రీడాకారులను ప్రోత్సహించేందుకు టీజీవీ సంస్థలు ఎల్లప్పుడూ ముందుంటాయన్నారు. జిల్లా నుంచి స్థాయిలో పతకాఉల సాధిస్తే రాబోయే రోజుల్లో నజరానాలను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమలలో హ్యాండ్ బాల్ కర్నూలు జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రుద్రారెడ్డి పాల్గొన్నారు.

# మాతృశిశు మరణాల రేటు జీరో స్థాయికి తేవాలి

### – హైరిస్క్ గర్భిణీ స్త్రీలపై ప్రత్యేక దృష్టి సారించాలి
### – వైద్య, స్త్రీ శిశు సంక్షేమ శాఖలపై కలెక్టర్ ఆగ్రహం
### – కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**ప్రసవ సమయంలో గర్భిణీ స్త్రీలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించి మాతృ శిశు మరణాలు జరగకుండా వైద్య, స్త్రీ శిశు సంక్షేమ శాఖలు కీలకపాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని సెంటినరీ హాలులో జిల్లాస్థాయి మేటర్నిటి అండ్ చైల్డ్ సమావేశం జరిగింది. ఈసమావేశంలో డిఎంహెచ్ఓ వెంకటరమణ, డిసిహెచ్ఎస్ డాక్టర్ జఫరుల్లా, జిజిహెచ్ గైనకాలజిస్ట్ డాక్టర్ పద్మజ, పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ శ్రీదేవి, పోగ్రాం అధికారి డాక్టర్ శ్రీజ, డిఐఓ డాక్టర్ ప్రసన్న, ఐసిడిఎస్ నిర్మల తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో నమోదైన ప్రతి గర్భిణీ స్త్రీపై ప్రత్యేక దృష్టి సారించి నిరంతరాయంగా వైద్య సేవలు అందించడంతో పాటు పోషక పదార్థాలు పంపిణీ చేసి మాతృశిశు మరణాల రేటును జీరో స్థాయికి తీసుకుని రావాలని తెలిపారు. మూడు నెలల కాలంలో నాలుగు మాతృ మరణాలు, మూడు శిశు మరణాలు జరగడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటివి జరిగితే సర్వీస్ నుంచి తొలగించేందుకు కూడా చర్యలు తీసుకుంటామన్నారు. ఇంత పెద్ద ప్రభుత్వ వ్యవస్థ ఉండి కూడా తల్లిబిడ్డలను సంరక్షించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. ప్రతి గర్భిణీ స్త్రీ నమోదైనప్పటి నుంచి నిరంతరాయంగా వైద్య చికిత్సలు అందిస్తూ వారికి సూచనలు ఇవ్వాలన్నారు. సమావేశానికి వచ్చే ముందు అన్ని అంశాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లాలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ పనిచేస్తుందా లేదా అని అస్తవ్యస్తంగా ఉందని అసంతృప్తి వ్యక్తం చేశారు. మాతృ శిశు మరణాల నివారణలో వైద్యశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖలు పూర్తిగా వైఫల్యం చెందాయని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.నందికొట్కూరు నియోజకవర్గంలో గర్భిణీ స్త్రీలకు సరైన పోషక పదార్థాలు పంపిణీ చేయడం, కౌన్సిలింగ్ ఇవ్వడంలో నిర్లక్ష్యం వహించిన సిడిపిఓ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్, కార్యకర్తలను సస్పెండ్ చేయాలని పిడిని ఆదేశించారు. 21సంవత్సరాల కే నాలుగు డెలివరీలు అవుతున్న స్త్రీ శిశు సంక్షేమ శాఖ కౌన్సిలింగ్ ఇవ్వకుండా ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. ఈసమావేశంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, సిడిపిఓలు తదితరులు పాల్గొన్నారు.




జిల్లాస్థాయి ఆరోగ్యశాఖ అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ రాజకుమారి